# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

బుధవారం, డిసెంబర్ 11, 2024 | సంపుటి - 20 | సంచిక 72 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.







## ట్రంప్ హెచ్చరికలకు చైనా దీటుగా సమాధానం

**అమెరికా-చైనా మధ్య పన్నులు ఉండవు**

**టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరు**

**తమ ప్రయోజనాలను రక్షించుకుంటామన్న జిన్‌పింగ్**

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలకు.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. అమెరికా–చైనా వాణిజ్యం గురించి ప్రస్తావించిన ట్రంప్.. చైనా వస్తువులపై భారీగా పన్నులు వేస్తానంటూ పేర్కొన్నారు. 2లో

## పార్లమెంటులో కొనసాగుతున్న

# ప్రతిష్టంభన

### ఉభయసభలు నేటికి వాయిదా

**విపక్షాల తీరుపై స్పీకర్ ఓంబిర్లా అసహనం**

**రాజ్యసభలో ఛైర్మన్‌పై ఇండియా కూటమి అవిశ్వాసం**



**అదానీ ముడుపుల వ్యవహారంపై పార్లమెంటు దద్దరిల్లుతోంది. గత కొన్నిరోజులుగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో అదానీ ముడుపుల విషయం, మణిపూర్ సంక్షోభంపై చర్చ జరగాలని ప్రతిపక్ష ఎంపీలు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. అయితే ఈ విషయాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధపడడం లేదు. దీంతో ఉభయసభలూ ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడుతున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన కొద్దిసేపటికే ఉభయసభలు వాయిదాపడ్డాయి.**

న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రారంభమైన 6 నిమిషాలకే వాయిదాపడింది. సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా స్పీకర్ పార్లమెంటు గౌరవాన్ని కాపాడాలని అధికార, ప్రతిపక్ష ఎంపీలను కోరారు. సభలో ఎంపీలు పార్లమెంటు గౌరవాన్ని కాపాడేలా ప్రవర్తిస్తే.. ప్రజల్లోకి మంచి సందేశం వెళుతుంది అని ఆయన అన్నారు. పార్లమెంటులో విపక్షాల నిరసనలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. 'మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ప్రజల ఆశలు, ఆకాంక్షలను మనం నెరవేర్చాలి. మనమందరం సభా గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు బాగుండటం లేదు' అని ఆయన పేర్కొన్నారు. ఈక్రమంలోనే ఇరు సభలు రేపటికి వాయిదా పడ్డాయి. మరోవైపు సభ వాయిదా అనంతరం అదానీ 2లో

## మరోసారి హస్తినకు

# సీఎం రేవంత్

**పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం**

**రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం**

**గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం**



హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. 2లో

## 46 జీవోపై ప్రభుత్వ

# వైఖరి ఏంటి?

**పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి?**

**సరైన కౌంటర్ దాఖలు చేయండి**

**తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం**

**తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా**



హైదరాబాద్ : రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2లో



## ఇది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన

**కాంగ్రెస్ ఒక్క హామీని సక్కగా నిలబెట్టుకోలేదు : కేటీఆర్**

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టంవచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయటానికి నానా కారణాలు చెబుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతుబీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు.

మిగతా 2లో

## తెలంగాణ నేతన్నలకు

# శుభవార్త

**త్వరలోనే చేనేత రుణమాఫీ**

**మంత్రి తుమ్మల కీలక ప్రకటన**



**తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు.**

హైదరాబాద్ : తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయ హస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు.

## గ్రూప్ 2 పరీక్షలు

# యథాతథం

**వాయిదాకు హైకోర్టు నిరాకరణ**



హైదరాబాద్ : తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం 2లో

## స్వార్థ రాజకీయాల కోసం విగ్రహాలు మార్చడం బాధాకరం

**కేసీఆర్ పోరాటాన్ని రూపుమాపేలా సీఎం రేవంత్ ప్రయత్నాలు**

**రానున్న రోజుల్లో రేవంత్‌కు గుణపాఠం తప్పదు : కవిత**



హైదరాబాద్ : స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ ఉద్యమసమయం నుంచి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ఎంతో బాధాకరమని, దీనిని తెలంగాణ ప్రజలు హర్షించరని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని పూర్తిగా మర్చిపోవటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో గుండెల్లో ఎప్పటికీ ఉంటాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు.

మిగతా 2లో

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

### ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం

### కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ : ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని%ౌ%ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు 2లో

# పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్ఠంభన

వ్యవహారంపై కేంద్రప్రభుత్వం సమాధానం ఇవ్వాలని పార్లమెంటు వెలుపల ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. సభలు వాయిదాల పర్వం నేపథ్యంలో పార్లమెంటు సజావుగా నడపకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ విమర్శించారు. కాగా, మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. సభలో గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్యాహ్నం 12 గంటలకు సభను వాయిదా వేశారు. తిరిగి సభ పారంభమైనా మధ్యాహ్నం 1 గంటకు మరోసారి వాయిదాపడింది. ఇకపోతే పార్లమెంటులో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభకు ఛైర్మన్‌గా ఉన్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పై కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈక్రమంలో ఆయన పక్షపాతిగా వ్యవహరిస్తున్నారంటూ ఆక్షేపించింది. ఈ అవిశ్వాస తీర్మాణానికి తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌తో సహా ఇండియా కూటమి నేతలు మద్దతిచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు 50 మంది ఎంపీల మద్దతు కావాల్సి ఉంటుంది. అయితే, 70 మంది ఎంపీలు తమకు మద్దతుగా సంతకాలు చేశారని కాంగ్రెస్ నాయకురాలు రణజీత్ రంజన్ ఓ మీడియా సంస్థతో పేర్కొన్నారు.

# ఇది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన

నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండిపడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మబలిదానాలతో ఉద్యమిస్తున్నప్పుడు.. సమైక్యవాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మార్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

# తెలంగాణ నేతన్నలకు శుభవార్త

ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. ' చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందుకు రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# మహిళలకు లాడ్లీ బహనా యోజన కింద ఏటా రూ.15 వేలు

### నేడు లబ్ధిదారుల 19వ విడుత ఖాతాల్లోకి జమ

న్యూఢిల్లీ : మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పథకాలు ప్రవేశపెడుతూ ఉంటాయి. ఈ క్రమంలోనే నెల నెలా అకౌంట్లలో డబ్బులు జమ చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే లాడ్లీ బహనా యోజన కింద మహిళలకు ఏటా రూ.15 వేలు జమ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ లాడ్లీ బహనా యోజనలో భాగంగా 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లో అధికారంలో ఉన్న మోహన్ యాదవ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం.. మహిళల కోసం లాడ్లీ బహనా యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో నెలకు రూ.1250 జమ చేస్తోంది. మొత్తంగా ఒక్కో మహిళకు ఏడాదికి రూ.15 వేలు అందిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా లాడ్లీ బహనా యోజన 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. డబ్బులు అకౌంట్లలో వేయనున్నారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలు.. తమ ఖాతాల్లో డబ్బులు పడ్డాయో లేదో తెలుసుకునేందుకు వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. డిసెంబర్ 11వ తేదీన జన్ కళ్యాణ్ పర్వ్ ప్రారంభించనున్న సీఎం మోహన్ యాదవ్.. లాడ్లీ బహనా యోజన 19వ విడత డబ్బులు విడుదల చేయనున్నారు.లాడ్లీ బహనా యోజన కింద ప్రతీ మహిళకు నెలకు రూ.1250 చొప్పున ఏడాదికి రూ.15వేలు అందనున్నాయి. ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా డబ్బులు జమ చేయనున్నారు. 2023 జూన్ నుంచి మధ్యప్రదేశ్‌లో మహిళలకు ఆర్థికంగా స్వతంత్ర్యంగా తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు, వారి పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించేందుకు గానూ బీజేపీ ప్రభుత్వం ఈ లాడ్లీ బహనా యోజనను ప్రవేశపెట్టింది. లాడ్లీ బహనా యోజన కింద ప్రభుత్వం నుంచి నేరుగా సాయం పొందేందుకు లబ్ధిదారులు తప్పనిసరిగా మధ్యప్రదేశ్‌కు చెందినవారు అయి ఉండాలి. మహిళలకు పెళ్లి అయి ఉండాలి. భర్త చనిపోయిన మహిళలు, విడాకులు తీసుకున్న వారు, ఒంటరి మహిళలు ఎవరైనా ఈ లాడ్లీ బహనా యోజనకు అప్లై చేసుకోవచ్చు. ఇక మహిళల వయసు.. 21 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉండాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలు

# యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూకి 90 మందికి పైగా అర్హత!

### సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు

న్యూఢిల్లీ : యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షల ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో మెయిన్ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను డిసెంబర్ 9న సాయంత్రం యూపీఎస్సీ విడుదల చేసింది. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాదికి మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్స్ నిర్వహించగా తాజాగా ఫలితాలు వెల్లడించారు. యూపీఎస్సీ పరీక్షలు మొత్తం మూడు దశల్లో జరుగుతాయి. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తవగా త్వరలోనే ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలో సత్తా చాటిన అభ్యర్థులను ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు. అయితే మెయిన్స్‌లో క్వాలిఫై అయిన వారిని మాత్రమే ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.

# 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరపు న్యాయవాది ఆధిత్య సోంఢీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జీవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# ట్రంప్ హెచ్చరికలకు చైనా దీటుగా సమాధానం

అయితే తాజాగా ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన జిన్‌పింగ్ అమెరికా-చైనా మధ్య పన్నులు, టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. అదే సమయంలో తమ చైనా ప్రయోజనాలను రక్షించుకుంటామని జిన్‌పింగ్ తేల్చి చెప్పారు.మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడి కుర్చీలో కూర్చోనున్న రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. దౌత్యపరంగా, వాణిజ్యం సహా ఇతర రంగాల్లో అమెరికాతో వివిధ దేశాలకు ఉన్న సంబంధాలపై తన విజన్‌ను బయటపెడుతున్నారు. అయితే తాను అధికారంలోకి వస్తే.. కొన్ని దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారీగా ట్యాక్స్‌లు విధిస్తానని ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భారత్, చైనాలు కూడా ఉన్నాయి. అయితే ఈ విషయంపై తాజాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కౌంటర్ ఇచ్చారు. చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ట్యాక్స్, టెక్ యుద్ధాల్లో ఎవరూ విజయం సాధించలేరని స్పష్టం చేశారు.పన్నుల యుద్ధం, వాణిజ్య యుద్ధం, టెక్నాలజీ వార్ అనేవి ఆర్థిక చట్టాలకు విరుద్ధంగా నడుస్తాయని.. ఇందులో ఎవరూ విజేతలు ఉండరని తాజాగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. వరల్డ్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి 10 అంతర్జాతీయ సంస్థల అధినేతలతో భేటీ అయిన జిన్‌పింగ్.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే తమ సొంత వ్యవహారాలతోపాటు అభివృద్ధి, భద్రత, సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకునేందుకు చైనా కట్టుబడి ఉన్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. ఈ సందర్భంగా ప్రస్తుతం చైనాలో కొనసాగుతున్న ఆర్థిక మందగమనంపై స్పందించిన జిన్‌పింగ్.. ఈ సంవత్సరం 5 శాతం ఆర్థిక వృద్ధి సాధిస్తామనే లక్ష్యం అందుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో చైనా కీలక పాత్ర పోషించడం కొనసాగుతుందని ఈ సందర్భంగా జిన్‌పింగ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్న జిన్‌పింగ్.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకు అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అయితే కొన్ని రోజుల క్రితం జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డొనాల్డ్ ట్రంప్.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడినట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే జిన్‌పింగ్‌తో మాట్లాడానని.. ఆయన బాగా కలిసిపోయినట్లు ట్రంప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కానీ చైనా మాత్రం ఈ విషయాన్ని స్పష్టం చేయలేదు.అమెరికా ఎన్నికల ప్రచారంలోనే.. తాను అధికారంలోకి వస్తే చైనా ఎగుమతులపై 60 శాతం పన్నులు విధిస్తానని డొనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఫెంటానిల్‌ను అరికట్టడంలో చైనా విఫలమైతే అదనంగా మరో 10 శాతం ట్యాక్స్‌లు వేస్తానని తీవ్ర హెచ్చరికలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో చైనా కూడా గట్టిగానే స్పందిస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించి అమెరికాకు చెందిన చిప్ తయారీ సంస్థ ఎన్‌విడియాపై దర్యాప్తు చేయనున్నట్లు చైనా తాజాగా ప్రకటించింది. చైనా చిప్ తయారీ రంగంపై అమెరికా విధించిన ఆంక్షలకు ప్రతీకారంగానే చైనా ఈ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.

# గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

# స్వార్థ రాజకీయాల కోసం విగ్రహాలు మార్చడం బాధాకరం



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూలేరన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయి. పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు. తెలంగాణ ప్రత్యేకతే బతుకమ్మ. మహిళలకేమో విగ్రహాలు.. మగవాళ్లకేమో వరాలా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు స్థలాలు, డబ్బులిస్తామన్నారు. గుర్తింపునకు మల్లు స్వరాజ్యం, విమలక్క, సంధ్య పనికిరారా అని ప్రశ్నించారు. గ్రాండ్‌గా ఉండే తల్లిని తీసేసి.. బీద తల్లిని పెట్టినమని రేవంత్ గొప్పలు చెప్తుండు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అన్ని ప్రశ్నించారు. మీ నోటి నుంచి ఎరుకల నాంచారమ్మ, బీడీ కార్మికుల మహిళల పేరు రాలేదన్నారు. ఉద్యమ కాలంలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లిని మార్చారని విమర్శించారు. విగ్రహం పెట్టామని చెప్పి సామన్య మహిళలకు ఇచ్చిన హామీలు ఎగ్గొడతారా అని నిలదీశారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు ఎవరూ భయపడరని తెలిపారు.

# ఉపాధ్యాయుల ఫొటోలు అందరికీ కనిపించేలా బడుల్లో ప్రదర్శించాలి

### విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్, తెలంగాణ గురుకుల విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ చేసింది. ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఫొటోలను అందరికీ కనిపించే విధంగా బడుల్లో ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నియమించిన టీచర్ల స్థానంలో ఇతర ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తున్నారని విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయని. ఇలా ఒకరికి బదులు మరొకరు పనిచేస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ ఫొటోలను ఆయా పాఠశాలల్లో ప్రదర్శించాలని కేంద్ర విద్యాశాఖ పలుమార్లు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కూడా పాఠశాలల్లో టీచర్ల ఫొటోలు ప్రదర్శించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మం జిల్లాలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో కొందరు సీనియర్ టీచర్లు ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులకు రూ.10 వేల వరకు ఇచ్చి, వారిని బోధకులుగా నియమించినట్లు తమ దృష్టికి వచ్చిందని.. ఇదే తరహాలో హైదరాబాద్‌తోపాటు మరికొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు ఇతర డ్యూటీ (ఓడీ) సౌకర్యం లేకున్నా పాఠశాలలకు నెలల తరబడి హాజరు కావడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో ఇదే మాదిరి ప్రైవేట్ వ్యక్తులు టీచర్లుగా పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ విధమైన తప్పిదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, తప్పనిసరిగా అన్ని పాఠశాలలు తమ ప్రాంగణాల్లో అక్కడ పనిచేసే టీచర్ల ఫొటోలను ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ అదేశించింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎమ్మెస్సీ యోగా ప్రవేశాల గడువును పెంపొందిస్తూ ప్రకటన జారీ అయ్యింది. ఎమ్మెస్సీ యోగా మొదటి ఏడాది, డిప్లొమా ఇన్ యోగాలో చేరేందుకు డిసెంబరు 16 వరకు గడువు పెంచినట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ రెండో ఏడాదిలో చేరేందుకు పీజీ డిప్లొమా పూర్తి చేయాలన్నారు. ఇతర వివరాలను ఏఎన్‌యూ అధికారిక వెబ్‌సైట్ లో ఉంచామని జాన్సన్ వెల్లడించారు.

# మరోసారి హస్తినకు సీఎం రేవంత్

అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చన్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

# కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు

**తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం**

**విజయోత్సవాల్లో ఎక్కడా తెలంగాణ సంస్కృతి కనిపించలేదు**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శ**

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. నిన్న విజయోత్సవాల్లో తెలంగాణ సంస్కృతి కనిపించలేదన్నారు. నిన్న కనీసం ఏ ఒక్కరిలోనైనా ఉద్యమ భావోద్వేగాలు కనిపించాయా? ఈ సంబరాల్లో ఎవరైనా జై తెలంగాణ అని నినదించారా? అని ప్రశ్నించారు. ద్రోహుల చెంత చేరి తెలంగాణ తల్లికి మోసం చేయవద్దన్నారు. పార్టీ గుర్తు ప్రచారం కోసం కాంగ్రెస్ తల్లిని ఆవిష్కరించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమనే సామెతకు వారసులని జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా అక్కడ పెట్టిన పాట ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ వారిని నిలువెత్తున చీల్చినా... వారి రక్తంలో ఎక్కడా తెలంగాణ ఆత్మ కనిపించదన్నారు.తెలంగాణ చరిత్రను పాతాళానికి తొక్కేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ యాసను విలన్ భాషలా... 'తెలంగాణ' అంటేనే అసహ్యించుకునే ఒక పదంలా, శాసనసభలో 'తెలంగాణ' అనే మాటనే నిషేధించే స్థాయికి వెళ్లారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అప్పట్లో ఏదో మత్తులో పడి తెలంగాణను ఏపీలో కలిపారని, ఇప్పుడు కూడా వనరులను దోచుకునే మత్తులో పడి తెలంగాణను నామరూపాలు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాన్నారు.

# సినీనటుడు మోహన్‌బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత

### మంచు మనోజ్, విష్ణు బౌన్సర్ల వద్ద గొడవ

హైదరాబాద్ : మంచు కుటుంబంలో గొడవలల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జల్లిపల్లిలోని ప్రముఖ సినీనటుడు మోహన్‌బాబు ఫామ్ హౌస్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచు మనోజ్ బౌన్సర్లు మరో వైపు విష్ణు బౌన్సర్లు మధ్య గొడవ జరిగింది. మనోజ్‌ను విష్ణు బౌన్సర్లు బయటకు పంపించారు. మౌనికతో బౌన్సర్లు వీడియో కాల్ మాట్లాడారు. విష్ణు బయటకు వచ్చి బౌన్సర్లను బయటకు తోసేశారు. మోహన్‌బాబు ఫామ్‌హౌస్‌కు పహడి షరీఫ్ పోలీసులు చేరుకున్నారు. మంచు మనోజ్ దాడి ఫుటేజ్ మాయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మోహన్‌బాబు తనపై చేసిన ఫిర్యాదుపై మంచు మనోజ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విష్ణు అనుచరులే సీసీ ఫుటేజ్ మొత్తాన్ని మాయం చేశారని, ఇంటిలో ఉన్న సీసీ కెమెరాలు అన్నింటిని విజయ రెడ్డి , కిరణ్ రెడ్డి తీసుకొని వెళ్లిపోయారని ఆరోపించారు. తాను ఆస్తుల కోసం ఎప్పుడూ ప్రాకులాడ లేదని..ఆస్తుల కోసం ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని అన్నారు. తనతో పాటు భార్య మౌనికపై అసత్య ఆరోపణ చేస్తున్నారని ఫిర్యాదు చేశానన్నారు. కుటుంబ వ్యవహారాల్లో తనకు రక్షణగా నిలబడాలని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరానన్నారు. కుటుంబ ఆస్తుల కోసం తాను ఎప్పుడూ ఆశ పడలేదని, కుటుంబ గౌరవాన్ని కాపాడేందుకు ప్రతిసారి ప్రయత్నం చేశానని చెప్పారు. ఈ వివాదాల్లో తన కూతుర్ని తీసుకు రావడం చాలా బాధాకరమని అన్నారు. ఇంటిలో ఉండాల్సిన సిసి ఫుటేజీ కెమెరాలు మాయమయ్యాయని, అన్న విష్ణు దుబాయ్‌కు ఎందుకు వెళ్ళాడో అందరికీ తెలుసునని అన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

## అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్)** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు డిసెంబర్ 1 నుండి జనవరి 1 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు...** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు డిసెంబర్ 1 నుండి జనవరి 1 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి.ఎన్.ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ,

# నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి

### ఇతర శాఖల విధులతో పోలిస్తే పోలీసు డ్యూటీ సవాళ్లతో కూడినది - నూతన సాయుధ దళ (ఎఆర్ ) కానిస్టేబుళ్ళకు పోలీస్ కమీషనర్ దిశా నిర్దేశం



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్)** ఉన్నత చదువులు చదివి పోలీస్ ఉద్యోగ ప్రయత్నంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలని కష్టపడి సాధించిన ఉద్యోగానికి సార్థకత తీసుకురావాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రోజు నూతన సాయుధ దళ (ఎఆర్) కానిస్టేబుళ్ళతో కమీషనరేట్ కార్యాలయంలోని సమావేశ హాల్ లో ఎఆర్ పోలీసు విధులు గురించి క్రమశిక్షణ తదితర అంశాల గురించి పోలీస్ కమీషనర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ మీరు ఎంచుకొన్న, చేస్తున్న ఉద్యోగం లో విధులు గర్వంగా నిర్వర్తించండి. ఈ ఉద్యోగాల్లో ఉన్నంత సమయం క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్దతతో నిర్వహించమన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. అర్మడ్ ఫోర్సు సిబ్బంది అన్ని రకాల విధులు నిర్వహించడం జరుగుతుంది ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినప్పుడు సమయనుకులంగా ఎలా ప్రవర్తించాలి, గార్డ్ డ్యూటీ విధులు , విఐపి లకు పిఎస్ఓ లుగా విధులు, బిడిటీమ్స్, బాంబు స్క్వాడ్ విధులు, ఎస్కార్ట్ డ్యూటీ లు, స్పెషల్ పార్టీ విధులు, ఇతర ముఖ్యమైన బందోబస్తు డ్యూటీ లు చేసేటప్పుడు ఎలా ప్రవర్తించాలి, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలి ప్రవర్తించాలి అనే అంశాలు వివరించారు. మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలని పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ , నీతి నిజాయితి నిబద్దత ఎలాంటి ప్రలోబాలకు గురికాకుండా పనిచేసి పోలీస్ వ్యవస్థకు, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏసిపి లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్‌లు పాల్గొన్నారు.



# కరీంనగర్ రూరల్ మండల కమిటీ సమావేశ ఏర్పాటు...



**కరీంనగర్ టౌన్, డిసెంబర్10(ది క్రైమ్ న్యూస్):** ఎరుకుల హక్కుల పోరాట సమితి కరీంనగర్ రూరల్ మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. మానుపాటి రవి కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు బిజిలి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి బిజిలి శ్యామ్ ఎరుకల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఓలుగుత్తుల పోచయ్య రామడుగు మండల అధ్యక్షుడు మానుపాటి సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కరీంనగర్ రూరల్ మండల కమిటీని నియమించడం జరిగినది. కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షునిగా బిజిలి సమ్మయ్య ప్రధాన కార్యదర్శిగా మానుపాటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా బిజిలి మల్లేశం, బిజిలి మల్లయ్య,కోశాధికారి బిజిలి మల్లేశం, సహాయ కార్యదర్శులుగా బిజిలి సంపత్, బిజిలి రవి, గౌరవ అధ్యక్షులుగా బిజిలి పోచయ్య, బిజిలి రాజయ్య, గౌరవ సలహాదారులుగా బిజిలి సాయిలు, ప్రచార కార్యదర్శిగా బిజిలి రమేష్, నియమించడం జరిగినది. ఈ సమావేశంలో మానుపాటి రవి ఎరుకల కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎరుకల ప్రజలు సామాజిక రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని వారికి ప్రభుత్వం ద్వారా వస్తున్నటువంటి పథకాలు అందడం లేదని ప్రభుత్వం నిర్మించబోయే ఇందిరమ్మ ఇల్లు ఎరుకలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం బ్యాంకుల పూచికత్తు లేకుండా లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగినది మండల అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన బిజిలీ సమ్మయ్య, మానుపాటి శ్రీనివాస్, మాట్లాడుతూ కరీంనగర్ రూరల్ మండలంలో గల ఎరుకల ప్రజల అభివృద్ధి కోసం ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి కావలసిన నిధులు నియామకాల కోసం పోరాడుతామని సంఘ బలోపేతం కోసం కృషి చేస్తామని ఈ కమిటీకి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## చౌడేశ్వరి మాత ఆలయ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి డిసెంబర్ 10 (ది క్రైమ్ న్యూస్):**
కూకట్పల్లి నియోజకవర్గం లోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన యాదవుల కుల దైవం చౌడేశ్వరి మాత ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, సీనియర్ నాయకుడు , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు. కార్యక్రమంలో బి.బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కూకట్పల్లి యాదవ సంఘం ప్రెసిడెంట్ బత్తుల మల్లేష్ యాదవ్, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్, నాయకులు మహేందర్ యాదవ్, రాజు యాదవ్, నర్సింహా యాదవ్, పాండు యాదవ్, ప్రవీణ్ యాదవ్, దుర్గయ్య యాదవ్, నవీన్ యాదవ్, బాలేష్ యాదవ్, శేఖర్ యాదవ్ లు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి డిసెంబర్ 10 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ బ్లాక్ నెంబర్ (51)లో నివసించే గన్నవరపు రాజాబాబు(46) అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సమ్మారెడ్డి, సీ.హెచ్.భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, సంగమేష్, రాజు గౌడ్, సాయి తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈస్ట్ సాయినగర్ కాలనీవాసులు కార్పొరేటర్ కు మొర



**కూకట్ పల్లి డిసెంబర్ 10 (ది క్రైమ్ న్యూస్):**
కూకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయినగర్ రోడ్డు నెంబర్( 2) లో సీ.సీ రోడ్డు నిర్మాణ పనులు పెండింగ్ ఉన్నాయని పేర్కొంటూ మంగళవారం కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి సీ.సీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సీ.సీ రోడ్డు ను మంజూరు చేయించి, త్వరలో నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, గుడ్ల శ్రీనివాస్, రాజు గౌడ్, శేఖర్, నరసయ్య, అరవింద్ జాగిర్దార్, సాయి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల పోరుబాటకు మద్దతు తెలిపిన మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్ టౌన్, డిసెంబర్10 (ది క్రైమ్ న్యూస్):** పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మాజీ సర్పంచులు పోరుబాటపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా చేస్తున్న రిలే నిరహర దీక్షలకు మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు ఏడాది నుంచి బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వివిధ కార్యక్రమాలను చేపట్టిన మాజీ సర్పంచులు పోరాటాన్ని మరింత ఉదృతంగా చేస్తున్నారని ఇందులో భాగంగా నేటి నుంచి అరు రోజుల పాటు తమ నిరసనలు, ధర్నాలు, దీక్షలు, చెయ్యాలనే నిర్ణయానికి మేము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజయ్య, జక్కం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## విజయోత్సవాలు ముగిశాయి... హామీల సంగతేంది!

రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుని ఘనంగా విజయోత్సవ సంబరాలు చేసుకుంది. ఇందులో తప్పు పట్టవలసినది ఏమీ లేదు. ఐతే, విజయోత్సవాలు జరుపుకునే సందర్భంలో తాము ఏం సాధించాం అనేది చెప్పడం సంప్రదాయం. ఈ సంవత్సర కాలంలో ఏమైనా పొరపాట్లు చేశామా, తప్పుడు నిర్ణయాలు తీసుకున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన సందర్భం కూడా ఇదే. అయితే అధికార పార్టీలు సత్సంప్రదాయన్ని పాటించటం లేదు అనేది నిజం. పాలక పార్టీలు బలహీనపడడానికి కారణం కూడా ఇదే. ఇందుకు బీఆర్ఎస్ ఓటమే ఒక పెద్ద ఉదాహరణ. అధికారంలో ఉన్నపుడు ఆత్మపరిశీలన చేసుకొని ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్లి వుంటే అంత సులభంగా ఓడిపోయేది కాదేమో. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కొన్ని వాగ్దానాలు చేసింది. గెలిచిన తర్వాత ఆ వాగ్దానాలను అమలు చేయడానికి నానా తంటాలు పడుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల మీద వడ్డీలు కట్టడం, అలాగే అప్పులో కొంతభాగం తీర్చడంలో ఆర్థిక వెసులుబాటు లేకుండా పోయింది. రైతాంగం అప్పులు మాఫీ చేయడానికి ఎంత ఇబ్బందిపడ్డారో చూసాం. ఈ రుణ మాఫీ సైతం రైతులు అందరికీ చేయలేకపోయారు. ఇక కౌలు రైతుల రుణాల సమస్య తీవ్ర సవాలుగానే ఉంది. కాంగ్రెస్ ఏడాది పాలనలో కౌలు రైతులు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాబట్టి, రైతుల దురవస్థలను తొలగించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగానే అమలు చేస్తోంది. గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ సరఫరా చేస్తున్నారు, ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించి పరిమితిని పదిలక్షలు చేసారు. అందరికీ నాణ్యమైన వైద్యం ప్రభుత్వ రంగంలో అందేలా చర్యలు తీసుకోవాలి. ఈ చర్యలు తీసుకున్నా తెలంగాణ ప్రభుత్వం తనకు తాను కొన్ని సమస్యలను సృష్టించుకుంటున్నది. పారిశ్రామికీకరణలో భాగంగా అమెరికా వెళ్ళి పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపింది. చాలా ఉత్సాహంగా ముందుకు వచ్చాయి ఫార్మా కంపెనీలు. కాని ప్రపంచంలో చాలా దేశాలు ఈ పరిశ్రమను వదులుకుంటున్నాయి. మందుల ఉత్పత్తి చాలా ఖర్చుతో కూడుకున్నది.. ఫార్మా పరిశ్రమలు విసర్జించే వ్యర్థ, విష పదార్థాలు పర్యావరణ భద్రతకు హాని చేకూర్చేవి. జల, వాయు కాలుష్యాలు సరేసరి. అందుకే సంపన్న దేశాలు ఆ పరిశ్రమలను అభివృద్ధి చెందుతున్న దేశాలకు తరలిస్తున్నాయి. కనుకనే భారత్ లాటి వర్ధమాన దేశాలు అడిగనదే తడవుగా చాలా పెద్ద ఎత్తున వస్తాయి. ఈ పరిశ్రమ అనుభవం దాని పర్యవసానం మన పటాన్‌చెరువు ప్రాంతాన్ని చూస్తే అర్థమవుతుంది. . అలాగే ఇంధన సమృద్ధిని సమకూర్చుకోవడానికి ఇథనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంట్లో భాగంగా తెలంగాణలో ఇలాంటి ముప్పై పరిశ్రమలు పెట్టాలనుకుంటున్నారు. రాష్ట్ర పాలకులు ఈ నిర్ణయాలు అమలు చేసేముందు నారాయణపేట జిల్లా చిత్తనూరు వెళ్ళి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు చూస్తే ఫార్మా పరిశ్రమను ప్రోత్సహించరు. మనం మన అనుభవాల నుండి ఎందుకు నేర్చుకోవడం లేదనేది ఒక చిక్కు ప్రశ్న. ఏ సమాజ అభివృద్ధికైనా విద్య, వైద్యం చాలా కీలకమైనవి. బీఆర్ఎస్ సర్కార్‌ని ఏ తప్పుకు అయినా క్షమించవచ్చు కాని విద్యారంగ విధ్వంసం విషయంలో క్షమించడం చాలా కష్టం. తెలంగాణలోని ఏ విశ్వవిద్యాలయం గురించీ ఇప్పుడు గర్వంగా చెప్పుకోలేం. ఒకనాడు ఉస్మానియా విశ్వవిద్యాల యం దేశంలో అత్యంత ప్రతిష్ఠ గల ఐదారు విశ్వవిద్యాలయాలలో ఒకటి. బీఆర్ఎస్ ఎందుకు విద్యను ఇంత నిర్లక్ష్యం చేసిందో అర్థం కాదు. ఆ పార్టీ ఓటమికి అదొక బలమైన కారణం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తూనే విద్యావేత్తలు కలిసి ఈ సమస్యను ప్రస్తుత ప్రభుత్వానికి చాలా విపులంగా చెప్పారు. విద్యకు తమ మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన మేరకు 15శాతం బ్జడెట్‌లో కేటాయించాలని కోరారు. మరి 2024?25 వార్షిక బ్జడెట్‌లో గత బ్జడెట్ కంటే కేవలం 0.7శాతం మాత్రమే పెంచారు. విద్యా కమిషన్ నొకదాన్ని ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే చెప్పింది. ఎట్టకేలకు నియమించింది. కమిషన్ ఒకవైపు తన కర్తవ్య నిర్వహణ చేస్తున్న క్రమంలోనే స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఫాషన్ యూనివర్సిటీ అని ప్రకటించారు. ఇలాంటి విశ్వవిద్యాలయాలు ప్రారంభించినపుడు వాటి సాధకబాధకాల గురించి కమిషన్‌కి నివేదిస్తే ఆ నిపుణల సంఘం వాటిని పరిశీలించి ఇచ్చే సలహాల మేరకు విధాన నిర్ణయం చేయడం మంచిది. ఇక నిరుద్యోగ విషయం ఇదొక అంతు లేని సమస్య. నయా ఆర్థిక విధానాలు ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగుల సంఖ్యను పెంచుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నియామకాలు ఒక నినాదంగా ముందుకు వచ్చాయి. రాష్ట్రంలో కొన్ని వేల ఉద్యోగాలకి లక్షల మంది పోటీపడుతున్నారు. ప్రభుత్వం అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేకపోవచ్చు కాని ఒక సమగ్రమైన ఎంఎ÷-లాయ్‌మెంట్ పాలసీ ఉండాలి. ఏ ఏ పరిశ్రమలు ఎక్కువ ఉద్యోగాలను సృష్టించగలవో పరిగణనలోకి తీసుకోవాలి. ఎలాంటి పారిశ్రామిక విధానం కావాలో సమగ్ర సమాలోచనలతో నిర్ణయించుకోవాలి. మొన్నటి ఎన్నికల్లో నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ గెలుపుకి చాలా శ్రమపడింది. కాంగ్రెస్ నిపుణులతో ఒక కమిటీ వేసి ఈ మొత్తం సమస్యకు పరిష్కారమేమిటో సలహా ఇవ్వవలసిందిగా కాంగ్రెస్ కోరాలి. ఆ పార్టీ అధికారంలో ఒక ఏడాది కాలాన్ని పూర్తిచేసుకున్న సందర్భంలో ప్రభుత్వ సాఫల్య వైఫల్యాలను నిష్కర్షగా చెప్పడం సముచితం. పార్టీ హితవరులు చేసే హెచ్చరికల మేరకు ప్రభుత్వపరంగా జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుని సుపరిపాలననందించడం తెలంగాణలోను, దేశ వ్యాప్తంగాను జాతీయ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుకు అత్యవసరం.

# ఉత్తరాంధ్ర రాజకీయంలో ఉత్కంఠ



యావత్ ఆంధ్రప్రదేశ్‌ల వైసీపీకి ఇది అత్యంత గడ్డుకాలం, అధికారం పోయాక నేతలు తలోదారి అవుతున్నారు. రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలలో ఇదే జరుగు తోంది. దాంతో అధినాయకత్వంలో నిస్సత్తువ ఆవరించింది. ఉత్తరాంధ్రలో చూస్తే వైసీపీ మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఉమ్మడి మూడు జిల్లాలూ టీడీపీకి కంచుకోటలు. టీడీపీ పుట్టిన నాటి నుంచి ఆ పార్టీనే అట్టేబెట్టుకుని ఆదరిస్తున్న ప్రాంతాలుగా ముద్రపడ్డాయి. అటువంటి ఉత్తరాంధ్రలో టీడీపీ రాజకీయ జీవితంలో తొలిసారి పరాభవం 2019లో జరిగింది. అదే సమయంలో వైసీపీని అందలం ఎక్కించి జనాలు కూర్చోబెట్టారు. అయితే అంది వచ్చిన అవకాశాన్ని వైసీపీలో నాయకులు సీనియర్లు ఎంతవరకూ సద్వినియోగం చేసుకున్నారు అన్నది పక్కన పెడితే ఈ రోజు భారీ పరాజయం మాత్రం పార్టీని కుంగతీస్తోంది. టీడీపీ మళ్లీ పుంజుకుంది. పటిష్టంగా మారింది. కూటమిలోని జనసేనకు కూడా ఉత్తరాంధ్రలో సామాజిక బలం ఉండడంతో టీడీపీకి అన్నింటా కలసివస్తోంది. ఈ క్రమంలో వైసీపీలో నిస్తేజం నిండా ఆవరించింది. నేతలు ఎక్కడికక్కడ చతికిలపడిపోయారు. రేపటి రోజు గురించి బెంగపడుతూ కాలం గడుపుతున్నారు. వైసీపీలో ఉంటే తమకు తమ వారసులకు మంచి భవిష్యత్తు దక్కుతుందా అన్న సందేహాలలో చాలామంది ఉన్నారు. మళ్లీ ఫ్యాన్ జోరు చేస్తుందా లేదా అన్న అనుమానాలు అణువణువునా నాయకులలోనే ఉండడం గమనార్హం. అనేక దశాబ్దాలుగా రాజకీయాలలో ఉంటూ గెలుపోటములు చవి చూసిన వారు సైతం 2024 ఎన్నికలలో ఓటమిలో మైండ్ సెట్ మార్చుకుంటున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. వైసీపీలో ఉంటే రాజకీయం ముందుకు సాగదు అన్న నిశ్చయానికి వచ్చిన వారు అంతా నిశ్శబ్దం అయ్యారు. అయితే వారు పార్టీలోనే ఉంటున్నారు కానీ చడీ చప్పుడూ అయితే లేదు. వైసీపీలోనే ఉంటూ ఎదురు చూపులు చూస్తున్నారు. వేరే పార్టీలలోకి వెళ్లిపోవడానికి ఉన్న పార్టీ నుంచే రాజకీయం చేసుకుంటున్నారు అన్నది కూడా ప్రచారంలో ఉన్న మాట. దాంతో పార్టీ అధినాయకత్వానికి కూడా ఈ తీరుతెన్నులు అసలు అర్థం కావడంలేదు. పార్టీలో ఉన్నట్లా లేనట్లా అన్నది సైతం బోధపడడంలేదు. పార్టీతో పట్టనట్లుగా ఉంటున్న వారు బయటకు వెళ్తే స్పష్టత వస్తుంది. కానీ అలా చేయడంలేదు, వైసీపీ నేతలుగా ఉంటూనే రాజకీయ రాయబేరాలు చేసుకుంటున్నారని అంటున్నారు. దాంతో వైసీపీలో ఏమి జరుగుతోంది అన్నది హైకమాండ్‌కు కూడా తోచని స్థితిగా ఉంది. ఉత్తరాంధ్రలో చాలామంది సీనియర్ నేతలు, రాజకీయ ప్రముఖులు కూడా ఇపుడు పార్టీ పట్ల అంత ఆసక్తిని చూపించకపోవడం విచిత్రమైన పరిణామంగానే చూడాలని అంటున్నారు. వీరి విషయంలో ఏమి చేయాలన్నది కూడా అధినాయకత్వానికి తెలియని విషయంగా మారుతోంది. పార్టీలో ఉన్న సీనియర్లను పక్కన పెట్టలేక అలాగని కొనసాగించలేక హైకమాండ్ సతమతమవుతోంది. దాంతో ఇటీవల కాలంలో ఉత్తరాంధ్రలోని పార్టీ నాయకులకు కబురు పంపుతోంది. పార్టీలో ఉంటే పదవులు ఇస్తామని మళ్లీ చురుకుగా పనిచేయాలని కోరుతోంది. అలాంటి అవకాశం ఉన్నవారంతా అధినాయకత్వం ప్రతిపాదనలకు ప్రతిస్పందిస్తారని హైకమాండ్ ఆలోచనగా ఉంది. ఒకవేళ అలా పార్టీ సూచనలను పట్టించుకోకపోతే వేరే ప్రత్యామ్నాయాలను వెతుక్కోవాలని కూడా వైసీపీ హైకమాండ్ సీరియస్‌గానే యోచిస్తోందని అంటున్నారు. ఇదిలా ఉండగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విషయంలోనూ పార్టీ ఇదే ప్రతిపాదన పెట్టింది. పార్టీ ఇన్‌చార్జి పదవి ఇస్తామని తెలియచేసింది. దానిని తీసుకోవడానికి ఆసక్తి లేకపోతే సమర్థులైన నాయకులను సూచించమని కూడా కోరిందని ప్రచారం సాగుతోంది. దానికి ధర్మాన ప్రసాదరావు నుంచి ఇంకా స్పందన రాలేదని అంటున్నారు. ఇదే తీరున జిల్లాలో చాలామంది నాయకులు ఉన్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ప్రాతినిధ్యం వహించిన ఆముదాలవలసలో కొత్త ఇన్‌చార్జిని వైసీపీ నియమించింది. చింతాడ రవికుమార్‌ను అక్కడ పార్టీ నియమించి బాధ్యతలు చూసుకోమని కోరింది. దాంతో తమ్మినేని పార్టీలో ఉంటారా లేక వేరే ఆలోచనలు చేస్తారా అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. పాలకొండలో మాజీ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి రాజకీయాల పట్ల విముఖంగా ఉన్నారని అంటున్నారు. అక్కడ పార్టీ వేరే వారిని చూసుకోవాల్సి ఉంది. విజయనగరం జిల్లాలో చూసుకుంటే మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కూడా అంత చురుకుగా లేరు అన్న వార్తలు వస్తున్నాయి. ఆయన తన రాజకీయ వారసురాలి భవితవ్యం గురించి ఆలోచిస్తున్నారని అంటున్నారు. సాలూరు నుంచి వరసగా నాలుగు సార్లు గెలిచిన మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర కూడా నిరాసక్తతగా ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో చూసుకుంటే ఎలమంచిలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు పెద్దగా సందడి చేయడంలేదు. ఆయన కాంగ్రెస్ టీడీపీ-వైసీపీ ఇలా పార్టీలు మారి వచ్చిన వారే. దాంతో వైసీపీ హైకమాండ్ ఇక్కడ కూడా వేచి చూసే ధోరణిలోనే ఉంది. ఇలా మూడు ఉమ్మడి జిల్లాలలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలలో చాలాచోట్ల సరైన అభ్యర్థులు అయితే లేరు అన్న మాట ఉంది. అలాగని సీనియర్లను కాదంటే పార్టీలో వర్గపోరు మొదలవుతుందని ఆలోచిస్తున్నారు. అందువల్ల సీనియర్లు ఏదైనా నిర్ణయం తీసుకుంటే దానికి అనుగుణంగా పార్టీ కూడా తమదైన నిర్ణయాలు ప్రకటించాలని చూస్తోంది. దీంతో వైసీపీలో అంతటా వేచి చూసే ధోరణి కనిపిస్తోంది.

# చెత్తపన్ను వేసినా..చెత్త తొలగించలే

**విద్యుత్ ప్లాంట్ల నిర్లక్ష్యంతో తగ్గిన ఉత్పత్తి**

**జిందాల్ ప్లాంట్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ**


పల్నాడు : గత ప్రభుత్వం చెత్తపన్ను వేసినా, చెత్తను తొలగించలేదని, చెత్త రీసైక్లింగ్ చేపట్టలేదని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను వదిలేసిందని మంత్రి నారాయణ అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 2014 నుంచి 2019 మధ్య చాలా స్టడీ చేసిన తర్వాత వేస్ట్‌తో విద్యుత్ ఉత్పత్తి చేసే ఎ÷-లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. ఏడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ నుంచి చెత్తను ఈ ఎ÷-లాంట్‌కు తరలిస్తున్నారని తెలిపారు. మంగళవారం జీఎంసీ పరిధిలోని జిందాల్ ప్రాజెక్టును మంత్రి నారాయణ పరిశీలించారు. మంత్రి నారాయణతో పాటు ప్రాజెక్టును ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు , స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాబి పరిశీలించారు. మంత్రి నారాయణకు జిందాల్ పవర్ ప్లాంట్ పనులను అధికారులు వివరించారు. ప్లాంట్ నిర్వహణ, ఇతర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన వంద శాతం పూర్తి చేస్తామని చెప్పారు. ‘201419 మధ్య చాలా అధ్యయనం తర్వాత ప్లాంట్ నిర్ధయించాం. వైకాపా ప్రభుత్వం విద్యుదుత్పత్తి ప్లాంట్‌లను వదిలేసింది. 7 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ నుంచి చెత్తను ఎ÷-లాంట్‌కు తరలిస్తున్నారు. 6890 మెట్రిక్ టన్నుల చెత్తలో 2,500 టన్నులను విద్యుత్‌గా మారుస్తున్నారు. కాకినాడ, నెల్లూరులో త్వరలో ఎ÷-లాంట్ ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం ఒక్క ఎ÷-లాంట్ కూడా ఏర్పాటు చేయలేదు. చెత్త పన్ను తప్ప.. చెత్తను ఎలా నిర్వహించాలో గత ప్రభుత్వానికి తెలియదు. చట్ట సవరణ చేసి మరీ చెత్త పన్ను తొలగించాం‘ అని మంత్రి అన్నారు. 16 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్ నిర్మించినట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. వ్యర్థాల నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్‌తో ప్రజలకు ఎంతో మేలని పేర్కొన్నారు. ఎ÷-లాంట్ ఏర్పాటులో చంద్రబాబు, నారాయణ కృషి ఎంతో ఉందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి అన్నారు. విదేశీ సాంకేతికతను పరిశీలించాకే నారాయణ ఈ ప్లాంట్ నిర్మాణం చేయించారని చెప్పారు. ప్లాంట్ నిర్వహణ, ఇతర వివరాలు అడిగి మంత్రి నారాయణ తెలుసుకున్నారు. 6890 మెట్రిక్ టన్నుల చెత్తలో 2500 టన్నుల చెత్తను రెండు ఎ÷-లాంట్స్ ద్వారా విద్యుత్‌గా మారుస్తున్నారని తెలిపారు. కాకినాడ, నెల్లూరులో త్వరలో ఎ÷-లాంట్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం ఒక్క ఎ÷-లాంట్‌ను కూడా ఏర్పాటు చేయలేదని చెప్పారు. చెత్త పన్ను వేయడం తప్ప చెత్తను ఎలా ఉపయోగించుకోవాలలో వైసీపీ ప్రభుత్వానికి తెలియదని అన్నారు. చెత్త పన్ను తీసేశాం.. చట్ట సవరణ చేసి మరీ చెత్త పన్ను తొలగించామని చెప్పారు. అమృత్ పథకానికి వైసీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో పథకం కింద ఇచ్చే నిధులు ఉపయోగించలేకపోయామని అన్నారు. టన్ను చెత్తను ట్రీట్ చేయాలంటే రూ.500 నుంచి రూ.750లు ఖర్చువుతుందని.. ఆ ఖర్చు తగ్గించాలంటే చెత్త తరలించడమే మార్గమని మంత్రి నారాయణ అన్నారు. విదేశాల్లో ఉన్న సాంకేతికను పరిశీలించిన తర్వాత నారాయణ జిందాల్ ఎ÷-లాంట్ నిర్మాణం చేయించారని అన్నారు. చుట్టు పక్కల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ ప్లాంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి జిల్లాలో ఇటువంటి ప్లాంట్లులు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ఉన్నామని అన్నారు. జగన్ ప్రభుత్వం 85 వేల టన్నుల చెత్తను ప్రజల నెత్తిన వేసి వెళ్లిందని చెప్పారు. ఏపీని ఘన వ్యర్థాల ట్రిట్‌మెంట్‌లో ఒక మోడల్‌గా తీర్చిదిద్దుతామని కొమ్మారెడ్డి పట్టాభి రామ్ అన్నారు. 16 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో జిందాల్ ప్లాంట్ నిర్మాణం చేశారని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. వేస్ట్ నుంచి విద్యుత్ తయారు చేసే ఎ-లాంట్‌తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. వేస్ట్ ఎక్కడిక్కడ పేరుకుపోకుండా చర్యలు చేపట్టినట్లు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# అన్నయ్యకు సంక్రాంతి కానుక

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఊహించని ట్విస్ట్ ఇచ్చారు! తన అన్న నాగబాబును కూటమి తరపున రాజ్యసభ ఎంపీగా హస్తినకు పంపుతారని అందరూ ఊహిస్తూ ఉండగా, ఆయనను ఏపీ కేబినెట్ మంత్రిని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన జనసేన ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. కె. నాగ బాబును రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే వెల్లడించా రు. ఆయనను మొదట మంత్రివర్గంలోకి తీసుకుని ఆ తర్వాత ఎమ్మెల్సీని చేస్తారా, లేక ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత క్యాబినెట్‌లోకి తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక స్థానం ఖాళీగా ఉంది. దాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. రాష్ట్రం నుంచి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు అధికార కూటమి అభ్యర్థులు ఖరారయ్యారు. తెదేపా నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌బాబు, భాజపా నుంచి ఆర్.కృష్ణయ్యలను రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేసినట్టు చంద్రబాబు ప్రకటించారు. ఇక, వారి ఎన్నిక లాంఛనమే. కేవలం ఒక రాజ్యసభ సభ్యుడిని ప్రతిపాదించేందుకు అవసరమైన సంఖ్యలో మాత్రమే ఎమ్మెల్యేలున్న వైకాపా ఈ ఎన్నికలకు దూరంగా ఉంది. వైకాపా నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ తమ పదవులకు రాజీనామా చేయడంతో.. ఈ మూడు స్థానాలకు ఇప్పుడు ఎన్నిక జరుగుతోంది. ఆర్.కృష్ణయ్య భాజపాలో, బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ తెదేపాలో చేరారు. వారిలో మళ్లీ ఇద్దరికి రాజ్యసభకు వెళ్లే అవకాశం దక్కింది.

# సమదృష్టి సాధ్యమా?

చరాచర ప్రకృతిలోని సకల జీవులను తనతో సమంగా భావిస్తూ, తనలో దర్శిస్తూ, ఇతరుల కష్టసుఖాలకు సహృదయంతో స్పందించేవారిని, పరమ యోగులుగా పరిగణిస్తాను' అంటాడు కృష్ణపరమాత్మ. వ్యక్తి ఎలాగైతే శరీరంలోని అవయవాలను తనవిగా భావిస్తూ అన్నిటినీ సమానంగా ఆదరిస్తాడో, అలాగే తన అంశ అయిన అన్ని జీవరాసులనూ పరమాత్మ సమంగానే చూస్తాడు. పరమాత్మలాగే పరమయోగులూ ప్రపంచంలోని ప్రతి జీవినీ సమదృష్టితో దర్శిస్తారు. జీవకోటి శ్రేయస్కరమైన మార్గంలో తరించాలనీ తపిస్తారు. ‘సమం పశ్యతి‘ అంటే సమదర్శనం. సృష్టిలో ఒకే విధంగా జనించని అందరినీ సమంగా దర్శించడం సాధ్యమా? ఒక్కొక్కరి బలాలు, బలహీనతలు వేరువేరుగా ఉంటాయి. అలాంటప్పుడు అం దరినీ సమదృష్టితో ఆదరించాలి అనడం వినడానికి బాగుంటుందేమో కాని ఆచరణలో సాధ్యమా? నిజానికది చూసేవారి దృష్టికోణమే కాని, చూడబడేవారికి సంబంధించినది కాదు! కాబట్టి అసాధ్యం కాదు.. సాధన చేస్తే సమదృష్టి అలవడడం జరుగుతుంది. వ్యక్తిలో భౌతిక ఆధ్యాత్మిక పార్శ్వాలలో జాత్యంతరీకరణ జరగాలి. జాతి అంటే స్థాయి. నిజానికి వ్యక్తుల సాధనలో వారి స్థాయిని బట్టి వారి దృష్టి పరిణతి చెందుతుంది. భౌతిక దృష్టికోణంతో పరిశీలిస్తే.. ‘నేను నాది, నీవు నీది‘ అనే భేదభావం కలుగుతుంది. స్థాయి కొంత ఉన్నతమైతే ఎదుటివారిని భౌతికంగా కాకుండా ఆత్మగా భావిస్తాం. భేదమనేది భౌతికమే కాని ఆత్మపరంగా లేదనే సత్యం అవగతమైతే జాతి మత స్థాయి భేదాలకు ప్రాధాన్యం లేకుండా అందరినీ ఒకే దృష్టితో చూస్తాం. స్థాయిని మరింత పెంచుకున్న సాధకులు అందరిలోనూ పరమాత్మను దర్శించగలుగుతారు. అయితే వారు కూడా భౌతిక జగత్తును పట్టించుకుంటారు.. కాకపోతే ఫలితాలపై ఉదాసీన వైఖరితో కర్మలను ఆచరిస్తారు. సమాజంలో మంచిని మాత్రమే స్వీకరించి చెడును వదిలేస్తారు. పరమయోగులు అత్యున్నత స్థాయికి చెందినవారు.



ఆధ్యాత్మికం

## సమ్మెకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించిన

# ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్10(ది క్రైమ్ న్యూస్):** సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులరైజేషన్ చేయాలని కరీంనగర్ కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించిన ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. పట్టభద్రుల ఓటరు అవగహణ కార్యక్రమంలో స్థానిక ప్రైవేట్ పాఠశాలలో వున్నా పట్టభద్రుల ను కలసి ఓటు ప్రాముఖ్యతను తెలియజేసి వారి మద్దతు కోరడం జరిగింది.సంరక్షణ చట్టం కొరకు 2018 లోనే కేంద్రంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సంరక్షణ చట్టానికి ప్రయివేట్ బిల్ పెట్టించమని ఈ బిల్లుకు సపోర్ట్ చేసేవారు లేకఅడుగున పడి పోయిందని, కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దుకు మారుస్తు న్నారని, పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని, 317 జి.వో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని అన్నారు.పట్టభద్రుల తరఫున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ 272 మండలాలను తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నానని అన్నారు, ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని, పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. పట్టభద్రుల సేవే మార్గం అభివృద్ధి దేంగా వస్తున్నానని అన్నారు. కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు. ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో బండ శ్రీకాంత్, క్రాంతి, టీ.జగన్మో హన్రావు, కామేశ్వరరావు, స్వరాజ్ బాబు పాల్గొన్నారు.



# తెలంగాణ అస్తిత్వ చిహ్నాం మన తెలంగాణ తల్లి విగ్రహం

### కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు - రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ అస్తిత్వ చిహ్నాం మన తెలంగాణ తల్లి విగ్రహం కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నరని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ పిలుపు మేరకు స్ధానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసారు. అనంతర ఆయన మాట్లాడుతూ నిజాం పాలన నుంచి విముక్తి కోసం కమ్యునిస్టులు సాయుధ పోరాటం నడిపిస్తున్న కాలం లో నైజాం పాలకుల సాంస్కృతిక ఆచారాలు తప్ప, తమ సొంత భాష సంస్కృతి వంటి తెలంగాణ ప్రజల అస్థిత్వానికి ఆనాటి రాజరిక పాలనలో అంతగా చోటులేకుండదన్నారు. నాటి మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో భాగమైన ఆంధ్రా ప్రాంతం ప్రత్యేకాంధ్ర కోసం పోరాటాలు నడిపిందని అయితే అనంతర కాలంలో తెలంగాణను విలీనం చేసుకున్న నాటి ఆంధ్రా నాయకత్వం, ఆంధ్రా మాత' భావనను వదిలివేసిందని తెలంగాణ తల్లి భావనను విస్మరింపచేసిందని, రెండింటినీ పక్కకు పెట్టి, తెలుగు తల్లి అనే భావనను ముందుకు తీసుకువచ్చరన్నారు. కుట్రపూరితంగా తెలంగాణ అస్థిత్వాన్ని మరిపించ చూసరని 'మా తెలుగు తల్లికి మల్లె పూదండా' అంటూ ఆంధ్రా నాయకత్వం మనతో కూడా పాటలు పాడించిందని గుర్తు చేసారు. ఒక ప్రాంత ప్రజల అస్థిత్వానికి చిహ్నంగా వుండాల్సిన తల్లి రూపం దివ్యంగా భవ్యంగా భగవత్ స్వరూపంగా వుండాలె ప్రజలు చూడగానే చేతులెత్తి నమస్కరించుకునే విధంగా వుండాలె. ఇది మన సంప్రదాయన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనివార్యంగా అస్థిత్వభావన ముందుకు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ తల్లి రూపానికి అంకురార్పణ జరిగిందన్నారు. కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని ఈ చారిత్రక నేపథ్యం తెలంగాణ సాంస్కృతిక వారసత్వం గురించిన కనీస సోయిలేని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి రాజకీయ కుట్రతో తెలంగాణ తల్లిని అవమానించేలా డ్రామా కార్యక్రమం చేపట్టారన్నారు. తెలంగాణ తల్లి వెనుకబడ్డ ప్రాంతానికి గుర్తుగా కళావిహీనంగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును ప్రచారం చేస్తున్నట్లుగా ఉందని తెలంగాణ తల్లి మిగతా అందరు తల్లుల లాగానే సిరిసంపదల ప్రతీకగా ఉండాలే తప్ప పేదగా ఉండకూడదని ఇది తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించడమే అవుతుందన్నారు.ఈ ప్రపంచంలో ఆలిని మార్చినోడు ఉండొచ్చు కానీ అమ్మను మార్చినోడు ఎవడూ ఉండడు అది ఒక్క రేవంత్ రెడ్డికి మాత్రమే సాధ్యమవుతున్నదన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం అనేది, ఇది రేవంత్ ఆలోచననే అనుకోవడానికి లేదు, ఇది కాంగ్రెస్ కుట్ర కూడా ముందు బతుకమ్మ చీరలను తీసేసారు. ఇపుడు బతుకమ్మనే తీసేసారు. రాను రాను రాష్ట్రాన్ని కూడా తీసేసి విలీనం అంటారు కావొచ్చన్నారు. చెయ్యి గుర్తు కనిపించాలి అనే ఉద్దేశ్యంతో బతుకమ్మను నిమజ్జనం చేశారు అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు అధికారం చేతిలో ఉందని ఏకంగా తెలంగాణ తల్లి విగ్రహాన్నే మారుస్తారా మీరు చెరిపేస్తున్నది కేసీఆర్ గుర్తులు కాదు తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకలు రాష్ట్ర అధికార చిహ్నంలో చార్మినార్ వద్దన్నారు కాకతీయ కళాతోరణం ఎందుకన్నారు. ఇప్పుడు తెలంగాణ తల్లే వద్దంటున్నారు ఇలాగే తెలంగాణ సమాజం ఊరుకుంటే రేపు తెలంగాణ రాష్ట్రమే ఎందుకంటారన్నారు. తెలంగాణ తల్లి చేతులోంచి బతుకమ్మను తీసేసినా కాంగ్రెస్ కు తెలంగాణ గడ్డపై ఇగా బతుకులేదు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవంపై కాంగ్రెస్ చేసిన దాడి. ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి గాని తల్లి రూపురేఖలు కాదు ఈ కాంగ్రెస్ తల్లికి ఎప్పటికి తెలంగాణ గల్లిలో స్దానం ఉండదని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానించినందుకు ఈ ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఎప్పటికి క్షమించరన్నారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి అయుత శివకుమార్ కుమ్మరి శ్రీనివాస్ కవిత సరోజిని మాల విజయ రెడ్డి నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్నారాయణదాసు మారుతి బోడ్డు రవీందర్ మేడి సదయ్య పిల్లి రమేష్ సట్టు శ్రీనివాస్ ముద్దసాని సంధ్యా రెడ్డి తోకల రమేష్ ఇరుగురాళ్ల శ్రావన్ కిరన్ జీ బుర్ర వెంకటేష్ ఆవునూరి వెంకటేష్ కర్రావుల రామరాజు వడ్లకొండ మహేందర్ గుర్రం పద్మ మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ బావుల విద్యుత్

# బిల్లు చెల్లించండి

### ఎన్ పిడిసిఎల్ ఎఈ అశోక్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 10:** కమాన్ పూర్ మండల పరిధిలోని వ్యవసాయ బావుల మరియు బోర్ల బకాయిలు చెల్లించాలని కమాన్ పూర్ ఎన్ పి డి సి ఎల్ సబ్ స్టేషన్ ఏఈ నాల అశోక్ రైతులను ఒక ప్రకటనలో ప్రకట కోరారు. సంవత్సరానికి 365 రూపాయలు చెల్లించాలని రోజుకు ఒక రూపాయి మాత్రమే రైతులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నేరుగా సబ్ స్టేషన్ లో గాని లేక గూగుల్ పే ద్వారా ఫోన్పే ద్వారా రైతులు విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు. విద్యుత్ బిల్లులు అందరి వారు సబ్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు. అలాగే విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని పేర్కొన్నారు. వెంటనే బిల్లులు చెల్లించి విద్య సంస్థకు చేయూతనివ్వాలని ఆయన కోరారు.

# నేత్రదాత దేవి చంద్రయ్య సభ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 10:** పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నేత్రదాత దేవి చంద్రయ్య సంస్మరణ సభ మంగళవారం జరిగింది. ఈ సభ లో కుటుంబ సభ్యులకు సర్టిఫికెట్ మేమెంటో ప్రధానం చేసి వారిని ఘనంగా సత్కరించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి మాట్లాడుతూ దేవి చంద్రయ్య చిరస్మరణీయుడని. అతని కళ్ళు ఇద్దరికీ చూపునిచ్చాయని వారి కుటుంబ సభ్యులు ఎంతో గొప్ప మనసుతో కళ్ళను దానం చేశారని అన్నారు. ఈ దేశంలో ఎంతోమంది చూపులేని వారు ఉన్నారని అలాగే అవయవ దానం కూడా చేయాలని పిలుపునిచ్చారు.డాక్టర్లకు పరీక్షల నిమిత్తం చనిపోయిన వారి కళ్ళు ఉపయోగపడతాయని లేదా ఇంకెవరికైనా చూపునిస్తాయని నేత్రదానం చేపించాలని కోరారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాలతో సత్కరించి గొప్ప కార్యక్రమానికి సహకరించిన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సదాశియ ఫౌండేషన్ జిల్లా సలహాదారులు..మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లిజిల్లా అధ్యక్షుడు డాక్టర్ దేవీ లక్ష్మీనరసయ్య,కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి, చింతకింది కనకయ్య, కాసర్ల రాజేశ్వరి, కుటుంబ సభ్యులు రమాదేవి, సింధు, దేవి శ్రీనివాస్, లావణ్య, దేవి వినీత్, మౌనిక, తదితరులు పాల్గొని దేవి చంద్రయ్య కు నివాళులర్పించి దేవి చంద్రయ్య జోహార్లు అమర్ రహే అని నినదించారు.

### సమస్యలు పరిష్కరించినందుకు సుడా చైర్మన్‌ను సన్మానించిన వాకర్స్



**కరీంనగర్ టౌన్, డిసెంబర్10(ది క్రైమ్ న్యూస్):** మానేర్ డ్యాం కట్ట పై ప్రతి రోజు వందల మంది వాకర్స్ వాకింగ్ చేస్తారు ఉదయం అయిదు గంటలకు వాకింగ్ కు వచ్చే వారికి కట్ట పై లైట్లు వెలుగక పోవడం వల్ల చీకటిలో వాకింగ్ చేసే పరిస్థితి ఉండేది. ముళ్ళ పొదలు పెద్ద పెద్ద చెట్లు పెరగడం వల్ల పాములు క్రిమి కీటకాలు కనిపించేవి వీటన్నిటితో వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పది హేను రోజుల క్రితం అన్ని వాకింగ్ ప్రదేశాలకు వెళ్ళి సమస్యలు తెలుసుకున్నారు.మానేర్ వాకర్స్,లేక్ వాకర్స్,శ్రీ వేంకటేశ్వర కాలని వాకర్స్ వారి సమస్యలు చెప్పుకోగా వెంటనే అధికారులతో మాట్లాడి చెట్లు కొట్టించడమే కాకుండా లైట్ల సమస్యను కూడా పరిష్కరించారు.సమస్యలు పరిష్కారమైనందున సంతోషంగా మానేర్ వాకర్స్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వాలు మారిన ప్రజల ఇబ్బందులు మారలే...!

### ఇసుక అక్రమ రవాణాపై కన్నెర్రజేసిన ఊటూరు ప్రజలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణాపై ఊటూరు గ్రామస్తులు కన్నెర్ర జేశారు. ఊటూరు క్వారీ నుంచి పెద్ద ఎత్తున ఓవర్ లోడింగ్ తో ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండా రోడ్లు దెబ్బతింటు న్నాయంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపో వడంతో సోమవారం రాత్రి నుండి చేపట్టిన ఈ ఆందోళన మంగళవారం కూడా కొనసాగింది.దీంతో ఊటూరు-పచ్చునూరు గ్రామాల మధ్య ఓవర్ లోడ్‌తో ఉన్న లారీలతోపాటు లోడింగ్ కోసం వెళ్లే వందలాది లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు రోడ్డుపై నిలిచిపోగా ఇతర వాహనదా రులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. ఆందోళనపై సమాచారం ఉన్నప్పటికీ పోలీసులు, రెవెన్యూ అధికారులుగాని, మైనింగ్ అధికారులు గాని ఇప్పటి వరకు రాకపోవడంతో ఇసుక మాఫియాదారుల నుంచి పెద్ద మొత్తంలో మామూళ్ల తీసుకోవడం వల్లే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అనుమానం వ్యక్తం చేస్తూ ప్రజలు ఆగ్రహం చెందారు.ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నా, రోడ్లు దెబ్బతిని ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకోరా అని అధికారులను ప్రజలు సూటిగా ప్రశ్నించారు.ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధితశాఖల అధికారులు వెంటనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని, ఓవర్ లోడింగ్ ను నియంత్రించేలా తనిఖీలు ముమ్మరం చేయాలని లేనిపక్షంలో తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఊటూరు-పచ్చునూరు గ్రామాల ప్రజలు హెచ్చరించారు.

## తెలంగాణ తల్లి పాత విగ్రహానికి

# బిఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి సోమవారం తెలంగాణ సచివాలయం ముందు చేసిన నూతన విగ్రహ ఏర్పాటుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి పాత విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రావుల రమేష్ మాట్లాడుతూ...రాష్ట్రం ఏర్పడిన నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం కవులు కళాకారులతో సంప్రదించి రాష్ట్ర చిహ్నంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను అగౌరవ పరిచేలా విగ్రహాన్ని మార్పు చేసిందని కోర్టులో కేసు నడుస్తున్నందున తెలంగాణ తల్లి విగ్రహాన్ని పాతదే పెట్టాల్సిందిగా సూచించారు.మన్నెంపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం అనీల్ గౌడ్ మాట్లాడుతూ....రేవంత్ రెడ్డి అడ్డదిడ్డమైన నిర్ణయాలతో రేవంత్ రెడ్డి భార్య, సోనియా గాంధీ మొఖాలు అగుపించే నమూనాలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం తెలంగాణకు చికటి దినమని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా దుర్మార్గమైన ఆలోచనలు బందువెట్టాలని, కేసిఆర్ గుర్తులను చెరిపివేయడం నీవల్లకాదు కదా నీ తాతలతో కూడా సాధ్యం కాదని తిమ్మాపూర్ మండల ప్రజల పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు.కార్యక్రమంలో సుదగోని సదయ్య గౌడ్,బేతి శ్రీనివాస్ రెడ్డి,బుడిగె పర్శరాములు,తోట మదు,మున్ననూరి గోవింద రావు, పోతురాజు దేవేందర్, గుర్రం జగదీష్,రావుల మల్లేష్, రాజయ్య, మాచర్ల నర్సయ్య, రాజేందర్,నార్ల అశోక్,బీనపెల్లి బాలయ్య,కొలిపాక రాజయ్య,నాంపెల్లి శంకరయ్య, నాంపల్లి తిరుపతి,రావుల సంపత్,గుంటి రామచంద్రం,కొలిపాక అనీల్,నాంపెల్లి వినోద్ ఇజ్జగిరి వెంకటేష్,కాసర్ల సాగర్,సుదగోని శ్రావన్ కుమార్,కొలిపాక కిరణ్,కొలిపాక శ్యాం,ఆసోద అంజయ్య కొలిపాక రాములు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూరు (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాద్ లోని మంత్రి చాంబర్ లో మంగళవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులకు, నూతన పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో సుదీర్ఘంగా చర్చించి నియోజకవర్గంలో వర్షాకాలంలో కాజు వేలపై వరద నీరు ప్రవహించి చాలా గ్రామాలకు, మండలాలకు రాకపోకలు బంధై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు చేసి అసంపూర్తిగా మిగిలిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిందిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మంత్రి కోమటిరెడ్డిని కోరారు.స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మొదటి దశలో 100 కోట్ల నిధులు మంజూరు చేసి పెండింగ్ పనులు పూర్తి చేసేలా అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ అబద్ధపు హామీలతో

# ప్రజలు విసిగిపోయారు

- బిజెపితోనే తెలంగాణా అభివృద్ధి - 6అబద్దాలు 66మోసాలపై బిజెపి భారీ బైక్ ర్యాలీ

- తెలంగాణాలో బిజెపిదే అధికారం - కార్నర్ మీటింగులో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్



**పెద్దపల్లి, డిసెంబర్ 10 (ది క్రైమ్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన లోకసభ, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి దక్కిన ప్రజాదరణే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6అబద్దాలు, 66మోసాలు పేరుపై బీజేపీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేందంలో చేపట్టిన భారీ బైక్ ర్యాలీ అనంతరం జెండాచౌరస్తా వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో పాల్గొన్న ప్రదీప్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిగా నిర్వహిస్తున్న పాలనను ప్రజల ముందు ఎండగట్టేందుకు బిజెపి ఉద్యమిస్తోందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్ షేర్ చాలా తక్కువ వచ్చిందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీయేనని అని స్పష్టం చేశారు.

**ముచ్చటగా మూడోసారి మోదీ...** కేంద్రంలో విపక్షాలన్నీ ఏకమైనప్పటికీ మూడోసారి మోడీనే గెలిపించారని ప్రదీప్ తెలిపారు. 70ఏళ్లుగా ప్రభుత్వ వ్యతిరేకత అనే పదం వింటూ వచ్చాం, కానీ మోడీ పాలనలో ఇంతవరకు ఆ మాట రాలేదని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ఓట్లశాతం భారీగా పెరిగిందన్న ప్రదీప్ 13రాష్ట్రాల్లో సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉందని, మరో 6 రాష్ట్రాల్లో ఎన్డీఏ అధికారంలో ఉందని, దేశవ్యాప్తంగా మొత్తం 19రాష్ట్రాల్లో బీజేపీదే అధికారమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవి అని, ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలం అని ఘాటుగా విమర్శలు చేశారు. అంతేగాక బీజేపీతో నేరుగా పోటీలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రతీసారి ఓటమి చెందిందని, ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని సూచించారు. తెలంగాణ సంపూర్ణాభివృద్ధి, మంచి భవిష్యత్తు బీజేపీతోనే సాధ్యమని భరోసా ఇచ్చారు.

**మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ విఫలం...** కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్లో హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ప్రదీప్ అన్నారు. ఇక తెలంగాణలోనూ రూ.12 వేలు ప్రతి ఆటోడ్రైవరుకు ఇస్తామని మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలు చెప్పే మాయలోళ్లని ప్రదీప్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కూడా మాయమాటలు చెప్పేవాడేనని తెలిపారు. తెలంగాణలో విద్యాభరోసా కార్డు హామీ ఇచ్చారని, ఆ భరోసా ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిరుద్యోగులకు భృతి దొరకలేదన్నారు. రైతులకు రూ.15వేలు ఏమైందని ప్రశ్నించారు. కౌలు రైతులకు రూ.12 వేలు అందిందా? అని సభలో ప్రదీప్ ప్రశ్నించారు. మహిళలకు రూ.2500 ప్రతీనెలా ఇస్తామని అన్నారని ఎవ్వరికైనా లభించిందా? అని ప్రశ్నించారు. షాదీ ముబారక్ ఒక తులంబంగారం, ఒక లక్ష రూపాయల నగదు ఎక్కడని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పులు చేసి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించిన ప్రదీప్ అప్పులు చేస్తూ మనుగడ సాగించే ప్రభుత్వాలు ఎక్కువకాలం మనుగడ సాగించలేవని పేర్కొన్నారు. మోదీ నేతృత్వంలో మూడో బలమైన ఆర్థిక దిశగా వెళుతున్నామన్నారు. తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత ప్రాధాన్యతనిచ్చారన్నారని ప్రదీప్ స్పష్టం చేశారు. కలెక్టరేటు నుండి ప్రారంభమైన ర్యాలీ పెద్దపల్లి కేంద్రంలోని ప్రధాన దారుల వెంబడి కొనసాగింది. ఈకార్యక్రమంలో గోమాస శ్రీనివాస్,గొట్టిముక్కల సురేష్ రెడ్డి,శిలారపు పర్వతాలు,కాసిపేట శివాజీ,లావణ్య,ఊళ్లేతిరుపతి,ఎర్రోళ్ల శ్రీకాంత్,తంగేదా రాజేశ్వర్ రావు, బిజెపి అన్ని మండలాల అధ్యక్షులు,ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో జిల్లా వైద్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



జమ్మికుంట డిసెంబర్ 10 (ది క్రైమ్ న్యూస్) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తో కలిసి వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా ఫార్మసీ రూమ్, లేబర్ రూమ్,ల్యాబ్ లను పరిశీలించడం జరిగింది. ఎన్ సి డ క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలి అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలి. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలి అని దిశా నిర్దేశం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సిజేరియన్ ఆపరేషన్ లను అవసరం మేరకు నిర్వహించాలని ఏ బి హెచ్ ఏ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, జమ్మికుంట సూపర్డెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ రాజేష్ వావిలాల,శ్యాం కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ , హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, సూపర్వైజర్ కుసుమకుమారి,ఫార్మసిస్ట్ శ్రీధర్, స్టాఫ్ నర్స్ సాయి, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతంతో మేక మృతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 10:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మేడోకొండ మహేష్కు చెందిన మేక మంగళవారం విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. మేకలను మేడిపల్లి శివారులోని కనవేన. సదానందం పొలం వద్ద మేపుతుండగా, అక్కడే ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో మేక అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ రూ. 20 వేలు ఉంటుందని యజమాని మహేష్ తెలిపారు. విద్యుత్ ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి ఆదేశాలతో లైన్ మెన్ బండారి శివ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే విగ్రహంలో మార్పులు

### - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహనికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.అనంతరం రసమయి బాలకిషన్ మాట్లాడుతూ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా నియంతలా వ్యవహారిస్తున్నాడని, తెలంగాణ తల్లి అంటే ఒక దేవతా మూర్తని,కిరీటం లేకుండా దేవత ఉంటుందాని ప్రశ్నించారు.బతుకమ్మ లేదు, తెలంగాణ అస్తిత్వం లేదు, అసలు తెలంగాణ ఆత్మనేలేదు, పిచ్చోడి చేతిలో రాయిలా విలవిలాడుతోంది నా తెలంగాణ తల్లని ఆవేదన చెందుతూ చెయ్యి గుర్తుతో ఉన్న కొత్త విగ్రహం,కాంగ్రెస్ తల్లి అని,తెలంగాణ తల్లి ఎప్పటికీ కాలేదని,కేసీఆర్ మీద ద్వేషంతో, అసూయతో తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే నిన్ను చరిత్ర క్షమించదని హెచ్చరించారు.

## పాలాభిషేకంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 10:** కమాన్ పూర్ మండల బిఆర్ ఎస్ నాయకులు బీఆర్ఎస్ భవన్ లో మాజీ ఎమ్మెల్యే పుట్టమదు తో కలిసి పాలాభిషేకంలో పాల్గొన్నారు. హైదరాబాదులోని బీఆర్ఎస్ భవన్ లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించగా మంథని నియోజకవర్గంలోని కమాన్పూర్, రామగిరి మండలలా నాయకులు పాల్గొని తెలంగాణ తల్లికి పాదాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మాజీ వైస్ ఎంపీపీలు కొట్టే భూమయ్య, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, నీలం శ్రీనివాస్ మచ్చ గట్టయ్య, పెల్లి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన అధికారులు



**జమ్మికుంట డిసెంబర్ 10 (ది క్రైమ్ న్యూస్)** సీఎం కప్ గ్రామస్థాయి,మండల స్థాయి క్రీడలను జమ్మికుంట పట్టణంలోని బాలుర పాఠశాలలో మున్సిపల్ కమిషనర్,ఎంపీడీఓ, ఎం ఇఓ,తహసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభ వెలికి తీయడానికి సిఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు,వ్యాయామ ఉపాధ్యాయులు, స్థానిక కౌన్సిలర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ ఎండి.చోటమియని పరామర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 10:** రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఎండీ . చోటమియా అనారోగ్యంతో బాధపడుతుండగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, వారి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వారివెంట రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్,గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెల కొమరయ్య,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి వెంకటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లెల సతీష్, కాషెట్టి తిరుపతి, నామని కొమరయ్య,తొకల రాకేష్,ఉమ్మనవేన కుమార్, మాటేటి రవి,మాటేటి మధుకర్, ఉగ్గె నవీన్, మాటేటి మల్లయ్య,గడ్డం రోహిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతోపాటు,

# మానసిక ఉల్లాసం కలుగుతుంది

- సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్
- కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలి
- కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలను ప్రారంభించిన ఆర్.జి-త్రీ జియం నరేంద్ర సుధాకరరావు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 10:** కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలను మంగళవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు. ఈ పోటీల్లో 6 బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1%డ%2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతోపాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడా కారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని అన్నారు. కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజేతలకు వారితో పాటు మరొక ముఖ్య అతిథిగా హాజరైన అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి. హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం లు జి.రఘుపతి, బండి నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, కార్యదర్శి వి. సునీల్ ప్రసాద్ , అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




### మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీడీవో.



**ముత్తారం.డిసెంబర్.10.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస పాఠశాలలో మంగళవారం మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ముత్తారం ఎంపీడీఓ సురేష్,ఎంఈవో ఓదెలు ప్రారంభించారు. ముత్తారం,అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులు వాలీబాల్ ఆటలో పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని మండల విద్యార్థులు వినియోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.

## విధ్యార్థులు క్రీడల్లో రాణించాలి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)**

విధ్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ సందనవేన సునీత రాజేందర్ యాదవ్ తెలిపారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విధ్యార్థులకు మంగళవారం స్పోర్ట్స్ డ్రెస్సులు రాజేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థులు, గ్రామస్థులు రాజేందర్ ను అభినందించారు. అనంతరం రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు. విధ్యార్థులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం పురుషోత్తం, వ్యాయామ ఉపాధ్యాయులు రామేశ్వర్, విజయ రాణి, అశోక్, కనకయ్య, రాజేశ్వరరావు, శ్రీనివాస్, వాసంతి, జ్యోతి, శ్రీనివాస్, భాస్కర్, మంజుల, పద్మ, రవీందర్, శ్రీదేవి, సంతోషి పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు వివిధ కోర్సులపై అవగాహన కార్యక్రమం.



**ముత్తారం.డిసెంబర్.10.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఐఐటి మద్రాస్ వారు వివిధ కోర్సులపై విద్యార్థిని,విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్ విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి కోర్సులలో చేరితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందో అని విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఇంజినీరింగ్,మెడికల్,జీవశాస్త్రం,సైకాలజీ వంటి కోర్సుల్లో ఉండే అవకాశాలపై వివరించారు. ఈ అవకాశాన్ని భవిష్యత్తులో విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో, ఎంఈవో హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రారంభించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐఐటి నిపుణులు బాలరాజు,శ్రీనివాస్,విక్రమ్,ఎంపీడీఓ సురేష్, ఎంఈఓ ఓదెలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ...



**హుజురాబాద్ డిసెంబర్ 10 (ది క్రైమ్ న్యూస్)**

హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజురాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్( బాలికలు ) లో చదువుతున్న 140 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్) పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోరగాల తిరుమల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 13 సంవత్సరముల నుండి గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా ట్రస్టు నిర్వాహకులు జగదీశ్వర్ సొంత డబ్బులతో ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు వివిధ సేవా కార్యక్రమాలు, సమాజంలోని పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. వేల్పుల రత్నం మాట్లాడుతూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు వెలకట్టలేమని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేసే అంత ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పి జి హెచ్ ఎం వేల్పుల రత్నం,ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశాలను అడ్డుకున్న పోలీసులు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ ప్లాజా వద్ద అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా వర్కర్లను ఎల్ఎండి పోలీసులు అడ్డుకోవడంతో తమ డిమాండ్ లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ రోడ్డు పైన బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తక్కువ వేతనం ఇస్తూ తమతో ఎక్కువ పనులు చేయించుకుంటున్నారని,పనులకు తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించిన ఆశాలకు పోలీసులు నచ్చజెప్పి బస్సులో తీసుకువెళ్లి కరీంనగర్ బస్టాండ్ లో వదిలిపెట్టారు.

# రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**ధర్మపురి డిసెంబర్ 10, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. స్పోర్ట్స్ అథారటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం కప్ లో భాగంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కి స్వాగతం పలికి, క్రీడలు జరిగే మూడు రోజుల పాటు విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసి ప్రపంచ స్థాయి క్రీడాకారులగా తీర్చిదిద్దేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిచడం జరుగుతుందని విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎం కప్ పోటీలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, గత ప్రభుత్వం క్రీడల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చూపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. చాలా ఏళ్లుగా పిఈటీ లుగా విధులు నిర్వర్తిస్తున్న వారిని పిడీలుగా అప్ గ్రేడ్ చేశామని, త్వరలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శిధిలావస్థలో ఉన్న పురాతన భవనాన్ని తొలగిస్తామని, ఇటీవల మంజూరైన ఇంటిగ్రేటెడ్ కళాశాల భవనంతోపాటు, ఐటీఐ కళాశాల భవనానికి మంత్రి శ్రీధర్ బాబు తో కలసి త్వరలో భూమి పూజ చేస్తామని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. నియోజకవర్గంలో విద్యార్తుల క్రీడలు మరియు విద్యకు సంబంధించిన విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని, క్రీడాకారులకు బోజన సదుపాయం అవసరం ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, రవి, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది కక్షపూరిత పాలన

## కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని కుట్ర -కల్వచర్ల లో తెలంగాణ తల్లికి క్షిరాభిషేకం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 10:**కల్వచర్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లి కి క్షిరాభిషేకం చేశారు. గ్రామ ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు మ్యాదర వేన కుమార్ యాదవ్, బొంకూరి పోశం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి ప్లెక్సీ కి క్షిరాభిషేకం చేశారు. బీఆర్ఎస్ నాయకులు మ్యాదర వేన కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సంస్కృతి, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు మారుస్తున్నారో కాంగ్రెస్ నాయకులకే స్పష్టత లేదని తెలిపారు. కేసీఆర్ తీసుకొచ్చిన సాంస్కృతిక మార్పును కనుమరుగు చేసే ప్రయత్నం జరుగుతుందని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం గురించి ఇంచెత్తు విమర్శ చేయకుండా ఇప్పుడు తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చడం కేసీఆర్ ఆనవాళ్లను లేకుండా చేయడంలో భాగమేనని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న వారందరూ కూడా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన వారే కదా అని చెప్పారు. ఇప్పటికే తెలంగాణ గీతాన్ని సరైన క్రమంలో లేకుండా మార్చిన విధానాన్ని ప్రజలు తిరస్కరించుకుంటున్న విషయాన్ని యాది మరువొద్దన్నారు.తెలంగాణ చరిత్ర, సంస్కృతీసంప్రదాయాలు తెలువని కాంగ్రెస్ పాలకులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా నిరంతరం కేసీఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకునే ఆలోచనలను కాంగ్రెస్ పాలకులు మానుకోవాలన్నారు.ప్రభుత్వం తెలంగాణ విగ్రహం మార్పు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకమన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు జాపతి శేఖర్, రెండ్ల కుమారస్వామి, రెండ్ల అశోక్, మెట్టు కిష్టయ్య, తాటి శంకర్, బూడిద మంగ, సైండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలను మెరుగుపర్చుకునే సామర్థ్యం కోసమే శిక్షణ

## ప్రభుత్వసేవలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి - జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్




**ములుగు :** వైద్య సేవలు అందించే ఆరోగ్య సిబ్బందిలో జ్ఞానం, నైపుణ్యాలను మెరుగుపరచుకునే సామర్థ్యం పెంపొందడానికి శిక్షణ ఉపయోగపడుతుందని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మిషన్ కుటుంబ సంక్షేమం యూనిసెఫ్ ఆర్మాన్ నాన్ -గవర్నమెంట్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలపై ఒకరోజు శిక్షణ శిబిరం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం మీటింగ్ హాల్లో నిర్వహించారు. ఈ శిక్షణా శిభిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గర్బిని స్త్రీల ప్రమాదకర లక్షణాలను ముందస్తు గుర్తించి తగిన సేవలు అందించడంతో పాటు తగిన సమయంలో రెఫెర్ చేసి సుఖ ప్రసవాలు జరగడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రణాళిక బద్దంగా గర్భిణీ స్త్రీలకు సేవలందించి, ప్రభుత్వ సేవలపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన సూచించారు. శిక్షణ శిబిరంలో జిల్లా తల్లి ఆరోగ్యం పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, అసంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. పవన్ కుమార్ జిల్లా శిశు ఆరోగ్యం వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్. రణధీర్, రాష్ట్రం నుంచి విచ్చేసిన మాస్టర్ ట్రైనిస్ పాల్గొన్నారు. కాగా పలు అంశాలపై ఒక్కరోజు శిక్షణ శిబిరంలో డాక్టర్. సంతోషిని డాక్టర్. స్రవంతి డాక్టర్ .సౌజన్య , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు వివరంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, డెమో ఇన్చార్జ్ సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దుర్గారావు పూర్ణ సంపత్ రావు, తల్లి ఆరోగ్యం పోషకాహార మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి డీడియం ప్రవీణ్ డిఇఓ సతీష్, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ తల్లి చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చి సోమవారం తెలంగాణ సచివాలయం ముందు నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల మనో భావాలను దెబ్బ తీసే విధంగా నిర్ణయాలు తీసుకుని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ కు ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రామంచ గోపాల్ రెడ్డి,శాతరాజు యాదగిరి,పిట్టల మదు,ఎరుకల శ్రీనివాస్ గౌడ్,గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రాజరాజేశ్వరి మార్బుల్స్, టైల్స్ వర్కర్స్ నూతన కమిటీ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** శ్రీ రాజరాజేశ్వరి మార్బుల్స్ , టైల్స్ వర్కర్స్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా కల్లపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా కల్లేపల్లి మోహన్, కోశాధికారిగా గడ్డం తిరుమల్ వీరితోపాటు 18 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తూ పెద్దపెల్లి జిల్లాలో ఇంటి యజమానులు నూతనంగా ఎన్నికైన శ్రీ రాజరాజేశ్వరి యూనియన్లో సభ్యత్వం ఉన్నవారికే పనులు అప్పగించాలని, సభ్యత్వం లేని వారితో పని చేయించుకొని ఇబ్బంది పడుద్దని, పెయింటింగ్, ప్లంబింగ్ కార్పెంటర్స్, గ్రానైట్ పనితో ముడి పెట్టకుండా ఎవరి పని వారే మాట్లాడుకోవాలని, మార్బుల్స్, టైల్స్ షాప్ కూడా కేవలం వ్యాపారమే చేసుకోవాలని, నూతనంగా నిర్మిస్తున్న ఇండ్ల వద్దకు పోయి పనులు గుత్తాగా మాట్లాడుకోవద్దని కోరారు. ఇలా చేయడం వల్ల వారి ఉపాధి దెబ్బతింటుందని, నూతన కమిటీకి సహకరించి వాళ్లకు తోడ్పాటు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్బుల్స్, టైల్స్, వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

### మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 10:- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని మంథని జేఎన్టీయూసీ కళాశాల గ్రౌండ్ నందు బుధవారం రోజున నిర్వహించ బడునని రామగిరి మండల ఎంపీడీవో శైలజ రాణి తెలిపారు.పోటీల్లో పాల్గొనాలనుకునే ఔత్సాహిక క్రీడాకారులు 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వాలీ బాల్ క్రీడలు నిర్వహించబడును. ఇట్టి పోటీలలో పాల్గొను వారు ఆధారు కార్డు నంబర్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో వెంట తీసుకొని రాగలరని అన్నారు.కబడ్డీ, ఖోఖో యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతిభచాటిన క్రీడాకారులను ఈ నెల 10, 11, 12 తేదీల్లో మండలస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనున్నారు.

### సమగ్ర శిక్షాణ ఉద్యోగుల క్రమబద్ధీకరణ

# హామీని నిలబెట్టుకోవాలని

**- స్థానిక ప్రైవేట్ పాఠశాలలో వున్నా పట్టభద్రుల మద్దతు కోరడం జరిగింది**


**- సంరక్షణ చట్టం కొరకు 2018 లోనే కేంద్రంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిది**

**- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**కరీంనగర్ :** తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులరైజేషన్ చేయాలని కరీంనగర్ కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించిన ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఓటరు అవగహణ కార్యక్రమంలో స్థానిక ప్రైవేట్ పాఠశాలలో వున్నా పట్టభద్రులను కలసి ఓటు ప్రాముఖ్యతను తెలియజేసి వారి మద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతు,సంరక్షణ చట్టం కొరకు 2018 లోనే కేంద్రంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సంరక్షణ చట్టానికి ప్రయివేట్ బిల్ పెట్టించమని ఈ బిల్లుకు సపోర్ట్ చేసేవారు లేకఅడుగున పడి పోయింది అని అన్నారు కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని అన్నారు. పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు.317 జి ఓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.22 సంవత్సరాల ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నరు.ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ 272 మండలాలను తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నానని అన్నారు.కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు.గ్రంథాలయాల బలోపేతం చేస్తాను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్నానారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీకాంత్, క్రాంతి, టీ.జగన్మోహన్రావు, కామేశ్వరరావు, స్వరాజ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉంచే... ఫ్యాట్స్

కొవ్వు...అనగానే మన ఆరోగ్యానికి చెడు చేస్తుంది, అనే అలోచనలో ఉంటాం. అయితే, శరీరం కొవ్వును ఒక ఇంధనంలా ఉపయోగించుకుంటుంది. కొవ్వు చర్మం అడుగున, అవయ వాల్లోనూ, ప్రతీ కణం చుట్టూరా కొవ్వు కణజాలం స్టోర్ అయి ఉంటుంది. మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తూ ఉంటుంది. జీవక్రియలకు ఊతమిచ్చే ఎన్నెన్నో హార్మోన్ల ఉత్పత్తిని కొవ్వు ప్రేరేపి స్తుంది. కణ నిర్మాణం కొవ్వులో కరిగే ఞా, ఇ, జు, ఖ విటమిన్ల శోషణలో కొవ్వు కీలక పాత్ర పోషి స్తుంది. అందుకే, మన డైట్ సరిపడా ఫ్యాట్స్ కూడా తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఇది మితిమీరితేనే అనర్థాలకు దారితీస్తుంది.?




**సంతృప్త కొవ్వులు...** ఈ కొవ్వులు సాధారణంగా గది ఉష్ణోగ్రత వద్ద ఘనరూపంలో ఉంటాయి. ఇవి ఎక్కువగా మాంసం, పాలు వంటి జంతు ఉత్పత్తులలో, కొబ్బరి నూనె, పామాయిల్ నూనెలో కనిపిస్తాయి. సంతృప్త కొవ్వులను మితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తిన్నారు. ఇవి ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండె సమస్యల ముప్పును పెంచుతుంది.


**మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్..** ఈ కొవ్వులు గది ఉష్ణోగ్రత వద్ద ద్రవ రూపంలో ఉంటాయి. ఆలివ్ నూనె, అవకాడోలు, నట్స్‌లో ఇవి కనిపిస్తాయి. ఈ కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి హెల్తీ ఫ్యాట్స్, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. మన డేట్‌లో మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.



**పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్..** వీటిలో ఒమేగా -3, ఒమేగా -6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కూరగాయల నూనెలు, నట్స్‌లో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

**ట్రాన్స్ ఫ్యాట్స్..** ఇవి హైడ్రోజనేషన్ అనే ప్రక్రియ ద్వారా కృత్రిమంగా ఏర్పడే కొవ్వులు. ఇవి కొన్ని ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫ్రైడ్ ఫుడ్స్‌లో కనిపిస్తాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ ఆరోగ్యానికి హాని చేస్తాయని, గుండె సమస్యలు వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. వీటికి దూరంగా ఉండటమే మేలు అని సూచిస్తున్నారు. శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

మన ఆహారంలో సంతృప్త, ట్రాన్స్‌ఫ్యాట్‌లను మితంగా తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. చాలా వరకు అసంతృప్త కొవ్వులను తీసుకోవాలని అంటున్నారు. ఎంత కొవ్వు తీసుకోవాలనేది.. వ్యక్తిగత ఆహార అవసరాలుపై ఆధారపడి ఉంటుంది. మీ రోజువారి కేలరీ ఇన్‌టేక్‌లో 20-35 శాతం వరకు ఫ్యాట్స్ ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను తగ్గించి.. మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలి. ఉదాహరణకు, మీరు 2,000 కేలరీల ఆహారం తీసుకుంటే, మీరు దాదాపు 40-55 గ్రాముల కొవ్వును తీసుకోవచ్చు.



**ఇవి బెస్ట్ ఆప్షన్...** అవకాడోలు, నట్స్, విత్తనాలు,కొవ్వు చేపలు (సాల్మన్, మాకేరెల్, సార్డినెస్) వంటి అసంతృప్త కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోండి

ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉన్న నూనెలను వంట చేయడానికి, డ్రెస్సింగ్ కోసం ఉపయోగించండి.?

**పోర్షన్ కంట్రోల్ చేయండి...** ఫ్యాట్స్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దీని దృష్టిలో ఉంచుకుని మితంగా తీసుకుంటేనే మేలు.

సిఫార్సు చేసి సర్వింగ్ పరిమాణాలకు కట్టుబడి ఉండండి.

ఆహారంలో సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను పరిమితం చేయండి.



వేయించిన, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండండి.

**ఎక్కువగా తింటే.. ప్రమాదమే..** ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఆహారంలో కొవ్వు ఎక్కువగా తీసుకుంటే.. ఊబకాయం, గుండె సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కొవ్వు ఆహారం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్, అలాగే లివర్ సమస్యలపై ప్రభావం చూపే గట్ ఆరోగ్యం, జీవక్రియను కూడా ప్రభావితం అవుతుంది.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.




## చందన

### ఈ ఆహారాలు ఎక్కువగా తింటే...

# కాల్షియం లోపిస్తుంది..!

మన శరీరం మొత్తం ఎముకలపైనే ఆధారపడి ఉంటుంది. కండరాలకు దన్నుగా నిలుస్తూ శరీరానికి స్థిరమైన ఆకారాన్ని కల్పించేవి ఎముకలే. ఇవి మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలను రక్షిస్తాయి. ఎముకలలో ఎర్ర రక్త కణాలు తయారవుతాయి, ఇవి రక్తం తయారీకి సహాయపడతాయి. ఎముకలు కలిసి కీళ్లను ఏర్పరుస్తాయి. వాటికి సరైన నిర్మాణాన్ని అందిస్తాయి, తేలికగా కదలటానికి, చురుకుగా ఉండటానికి ఎముకలు బలంగా ఉండటం ఎంతైనా అవసరం. మొత్తంమీద, ఎముకలలో ఎలాంటి లోపం ఉన్నా.. మొత్తం శరీరానికే భారంగా మారుతుంది. ముకలు ఆరోగ్యంగా, దృఢంగా ఉండేందుకు అవసరమైన అత్యంత ముఖ్యమైన పోషకం కాల్షియం. మన శరీరంలో దానంతట అది కాల్షియం తయారు చేసుకోలేదు. మనం తీసుకునే ఆహారం, సప్లిమెంట్ల ద్వారానే కాల్షియంను పొందాలి. మన డైట్‌లో సరిపడా కాల్షియం తీసుకోకపోవడం, కాల్షియం శోషణకు ఆటంకం కలగటం వల్ల.. కాల్షియం లోపం తలెత్తే అవకాశం ఉంది. దీనూఖీ నివేదిక ప్రకారం కొన్ని ఆహార పదార్థాలు.. శరీరంలో కాల్షియం శోషణను అడ్డుకుంటాయని స్పష్టం చేసింది. అవి ఎక్కువగా తీసుకుంటే.. కాల్షియం లోపం తలెత్తే ప్రమాదం ఉందన నిపుణులు చెబుతున్నారు.?




**మాంసం, హై ప్రొటీన్ ఫుడ్స్....** ఎముకల ఆరోగ్యానికి ప్రోటీన్ చాలా అవసరం, కానీ ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎముకలకు హాని జరిగే ప్రమాదం ఉంది. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం అధికంగా తింటే.. శరీరంలో కాల్షియం లోపం ఏర్పడుతుంది. మీ ఎముకలను దృఢంగా ఉంచుకోవడానికి ప్రొటీన్, కాల్షియం రెండూ ఉండే ఆహారాలను మీ డైట్‌లో ఎక్కువ చేర్చుకోండి. పాల ఉత్పత్తులలో ఈ పోషకాలు రెండూ ఉంటాయి.

కాల్షియం ఎక్కువగా ఉండే ఫుట్స్ ఏంటంటే

**బీన్స్...** బీన్స్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, ఇతర పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, బీన్స్‌లో ఫైటేట్స్ అనే పదార్థాలు కూడా ఎక్కువగా ఉంటాయి. బీన్స్‌లోని కాల్షియాన్ని గ్రహించే, శరీరం సామర్థ్యాన్ని ఫైటేట్స్ అడ్డుకుంటాయి. మీరు బీన్స్‌ను ఒక గంటపాటు నీటిలో నానబెట్టి, ఆపై వాటిని మంచినీటిలో ఉడికిస్తే.. ఫైటేట్ స్థాయిలను తగ్గించవచ్చు.

**ఉప్పు...** ఉప్పు ఎక్కువగా తింటే.. శరీరంలో కాల్షియం లోపం తలెత్తుతుందని నిపుణులు చెబుతున్నారు. ఉప్పులో సోడియం ఉంటుంది.. ఇది శరీరంలోని కాల్షియాన్ని క్షీణింపజేస్తుంది, ఎముకల నష్టానికి దారితీస్తుంది. మీ ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుకోవడానికి తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్యాక్ చేసిన ఆహారాలు, ఉప్పు తక్కువగా తీసుకోవాలి. రోజుకు 2,300 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ సోడియం తీసుకోవద్దు.

**పాలకూర...** బచ్చలికూర వంటి ఆక్సలేట్ (ఆక్సాలిక్ యాసిడ్) అధికంగా ఉండే ఆహారాల నుంచి మీ శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేదు. చిక్కుళ్లు, కొన్ని దుంప కూరల్లోనూ ఆక్సలేట్స్ ఉంటాయి. ఈ ఆహార పదార్థాల్లో పోషకాలు అధికంగా ఉన్నప్పటికీ.. ఇవి ఎక్కువగా తింటే.. కాల్షియం లోపానికి దారితీస్తుంది.

**గోధుమ ఊక...** బీన్స్‌లో ఉన్నట్లే గోధుమ ఊకలోనూ అధిక మొత్తంలో ఫైటేట్‌లు ఉంటాయి. ఇది శరీరం కాల్షియాన్ని గ్రహించకుండా నిరోధించగలదు. మీరు పాలు, 100% గోధుమ ఊక ఆహారం తిన్నప్పుడు.. మీ శరీరం పాలలోని కాల్షియంను గ్రహించలేదు. బ్రెడ్‌లో చాలా తక్కువ మొత్తంలో గోధుమ ఊక ఉంటుంది, ఇది కాల్షియం శోషణపై ప్రభావం చూపదు.






**ఇవి కూడా...** ఆల్కహాల్ – అధిక మొత్తంలో ఆల్కహాల్ తాగడం వల్ల ఎముకలు దెబ్బతింటాయి. మద్యం వినియోగాన్ని పరిమితం చేయాలని నిర్ధారించుకోండి. కెఫిన్ – కాఫీ, టీలలో కెఫిన్ ఉంటుంది, ఇది కాల్షియం శోషణను తగ్గిస్తుంది. రోజుకు మూడు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగడం వల్ల కాల్షియం శోషణకు ఆటంకం కలుగుతుంది. ఎముకలను బలహీనంగా మారుస్తుంది. కూల్ డ్రింక్స్ –కూల్ డ్రింక్స్, కోలాలు ఎముకలలోని కాల్షియంను తగ్గించి వాటిని బలహీనపరుస్తాయి. కొన్ని కూరగాయలు – టమాటా, పుట్టగొడుగులు, మిరియాలు, బంగాళాదుంపలు, వంకాయ వంటి తాపజనక కూరగాయలు ఎముకలలో మంటను కలిగిస్తాయి, ఇది బోలు ఎముకల వ్యాధికి దారితీస్తుంది. ఇది పరిమితికి మించి తీసుకోవడం మంచిది కాదు.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



# కుర్చీకి పరిమితమై..
# కళకు అంకితమై



'నాన్నా ఎన్నిసార్లు ఆపరేషన్లు చేయిస్తారు? ఈ నొప్పిని మళ్లీ మళ్లీ ఎంతకాలం భరించాలి? ఒకేసారి నన్ను చంపేయండి. ఈ నొప్పి నుంచి విముక్తి కలిగించే మందు చావు ఒక్కటే నాన్నా' అని ఆపరేషన్ థియేటర్లోకి వెళ్లేముందు తండ్రిని వేడుకుంది ఓ బిడ్డ. ఏడాది జీతమంతా ఆమె వైద్యానికే ఖర్చు చేసినా ఎముకల్ని గుల్ల చేసే ఆమె రోగాన్ని మాత్రం తగ్గించలేకపోయాడా తండ్రి. అయితేనేం నిరంతరం మానసిక స్థయిర్యాన్ని అందిస్తూ ఆమెను ప్రయోజకురాలిని చేశాడు. అందమైన బొమ్మలు చేస్తూ కళాకారిణిగా ఎదిగిన ఆమెను, అడ్మిషన్ ఇమ్మంటే నిరాకరించిన పాఠశాలలు, కళాశాలలే జీవిత పాఠాలు చెప్పాలంటూ ఆహ్వానిస్తున్నాయి. ఇటీవలే ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి ఆహ్వానం అందుకున్న ఆ ధీశాలి పేరు రాధిక. ఊరు కోయంబత్తూరు. ఆమెకు అంత పేరుప్రఖ్యాతులు ఎలా వచ్చాయో తెలుసా? కొన్ని జబ్బులు మందులకు తగ్గుతాయి. కొన్ని మాత్రం వైద్యానికి లొంగకుండా మనిషిని కుంగదీస్తాయి. రాధికది రెండో రకం సమస్య. తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన రాధిక అందరు అమ్మాయిల్లా ఆడుతూ పాడుతూ పెరగలేదు. ఎదిగే వయసులో ఆమె ఎముకలు బలహీనమైపోయాయి. అయిదేండ్ల ప్రాయంలో మొదటిసారి రాధిక ఎముక విరిగింది. అప్పుడు ఆమెకు శస్త్ర చికిత్స చేశారు. సర్జరీ తర్వాత మూడు నెలలు బెడ్‌రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. తొమ్మిది నెలలు గడిచిన తర్వాత అదే కాలు మరో చోట విరిగింది. ఏడాది తర్వాత ఇంకోసారి విరిగింది. ఎముకలు పెళుసుబారే వ్యాధి ఉన్నట్లుగా వైద్యులు గుర్తించారు. ఏ చిన్న పనిచేసినా ఎముకలు విరిగిపోయే పరిస్థితి వచ్చింది. చాలా అరుదుగా వచ్చే ఈ వ్యాధి రాధిక బాల్యాన్ని ఇంటికే పరిమితం చేసింది. బడి కూడా మానేసింది. జీతమంతా దానికే ఇంట్లో ఉన్నా రాధికకు బాధలు తప్పలేదు. కదిలే ప్రయత్నం చేస్తే ఎముకలు విరిగేవి. భయంతో నడవడం మానేసింది. మంచం మీదే కాలం గడిపేది. కిటికీలోంచి వీధుల్లో ఆడుకునే స్నేహితుల్ని చూస్తూ ఉండేది. అందరూ పొద్దున బడికి, సాయంత్రం ట్యూషన్లకు పోతుంటే, తను మాత్రం హాస్పిటల్‌కు వెళ్తుండేది. రోజంతా వీల్ చెయిర్‌లోనే ఉండేది. అవసరమైతే వాకర్ సాయంతో చిన్నగా ఇంట్లోనే అడుగులు వేసేది. ఈ రోగం పూర్తిగా నయం కావడం సాధ్యం కాదని కూడా వైద్యులు చెప్పారు. వాళ్ల నాన్న టెక్స్‌టైల్ మిల్లులో సూపర్‌వైజర్‌గా పని చేసేవారు. ఆయన ఏడాదంతా సంపాదించిన జీతం మొత్తం ఆమె సర్జరీలకే ఖర్చయ్యేవి. వాటిని భరిస్తూ రాధిక ఇంటి పట్టునే ఉంటూ ఇంటర్ వరకు చదువుకుంది. ఎన్నోసార్లు ఈ బాధలు పడలేక చనిపోయినా బాగుండునన్న ఆలోచనలు చేసేది. కాగితం బొమ్మలు...

పిల్లలకు బొమ్మలేయడం అంటే ఇష్టం ఉంటుంది. అలాగే తనూ పెన్సిళ్లతో చిత్రాలు గీయడం మొదలుపెట్టింది రాధిక. కొన్నాళ్లకు అందులో ఆరితేరింది. టీవీలో పిల్లల కోసం వచ్చే వినోద కార్యక్రమాల్లోని కొన్ని యానిమేటెడ్ బొమ్మలు ఆమెకు బాగా నచ్చాయి. రాధిక ఆసక్తిని గమనించిన వాళ్ల అన్నయ్య రాజ్‌మోహన్ యూట్యూబ్‌లో కొన్ని ఆఫ్రికన్ బొమ్మలనూ చూపించాడు. అవి ఎంతగానో నచ్చడంతో, పేపర్‌తో వాటికి ప్రతిరూపాలను తయారు చేసింది. ఆ ప్రయత్నమే ఆమె జీవితాన్ని మలుపుతిప్పింది. ఒక్క కాగితంతోనే కాదు, లోహపు తీగలతోనూ ఆఫ్రికన్ బొమ్మలను తయారు చేయడం ప్రారంభించింది. వాటికి వాళ్ల అన్నయ్య రంగులద్దాడు. ఆ బొమ్మలు ఎంతో ముచ్చటగా ఉండటంతో ఇరుగుపొరుగు వాళ్లు కొనడం మొదలుపెట్టారు. పాకెట్ మనీతో రంగులు కొని, బొమ్మలు తయారు చేస్తూ చిన్నగా వ్యాపారంలోకి అడుగుపెట్టింది. రాజ్‌మోహన్ స్నేహితుడు ఈ బొమ్మల పట్ల ఆసక్తితో తన స్టాల్లో వాటిని ప్రదర్శనకు పెట్టాడు. వారం రోజుల్లోనే పాతిక బొమ్మలు అమ్ముడయ్యాయి. ఇక అప్పటి నుంచి ఆమె వెనుదిరిగి చూసుకోలేదు. తను చేసిన బొమ్మలు అమ్మడం కోసం 2018 నుంచి ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బు క్, లింక్డ్ ఇన్‌లాంటి వేదికల్ని ఉపయోగించింది. సోషల్ మీడియాలో ఈ బొమ్మలు చూసి ఊటీలోని ఓ వ్యాపారి పాతిక బొమ్మలు ఆర్డర్ చేశాడట. అది కూడా చిన్న బొమ్మలు కాదు మూడున్నర అడుగుల బొమ్మలు. ఆ బొమ్మలను తన హోటల్ అలంకరణకు ఉపయోగించాడు. అప్పటి నుంచి ఆమెకు ఆర్డర్లు వస్తూనే ఉన్నాయి. వాటిని చేస్తూ కొత్తగా తన కళను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకుంటూ పోయింది రాధిక. పెరుగుతున్న ఆర్డర్లకు తగ్గట్టు పనిచేస్తూనే విశ్రాంతి తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వచ్చింది. బొమ్మలు చేసే పేపరు నాణ్యమైనది ఉండాలని అంటుందామె. 'నేను చేసే బొమ్మలు నా ఎముకల్లా పెళుసుగా ఉండకూడదు. ఆ బొమ్మ విరిగిపోకూడదు' అంటూ దాన్ని బలపరుస్తుంది. వినియోగదారుల ఇష్టాన్ని బట్టి కస్టమైజ్డ్‌గా బొమ్మలు చేస్తున్నది. ప్రతి నెల 30 నుంచి 50 బొమ్మలదాకా చేస్తున్నది. ఈ పనుల్లోపడి ఆమె రోగాన్నే మర్చిపోయి గంటల తరబడి బొమ్మల తయారీలో గడుపుతున్నది. రాధిక వయసు ఇప్పుడు 23 సంవత్సరాలు. పేపర్ బొమ్మల తయారీలో ప్రత్యేకమైన శైలిని సాధించింది. క్యారికేచర్ల లాంటి తన బొమ్మలతో అనేక ప్రయోగాలు చేసింది. వివిధ వృత్తులు, వాళ్ల ఆహార్యం, ఉపకరణాలను జోడించి మరిన్ని అద్భుతాలను ఆవిష్కరిస్తున్నది.

జీవితమే లాక్‌డౌన్

'లాక్‌డౌన్ సమయంలో అందరూ ఇళ్లలో ఉండిపోయారు. కొద్ది రోజులు ఇంటిపట్టున ఉండడానికే ఆనాడు ఎంతో బాధపడ్డారు. కానీ, నా జీవితమే లాక్‌డౌన్. నేనెంత బాధపడి ఉంటానో అర్థం చేసుకోండి. ఇంట్లోని టీవీతోనే కాలక్షేపం. ఇంట్లో ఎప్పుడూ కూర్చుని ఉండడం వల్ల నా వెన్నెముక వంగి పోయింది. దానిని ఆపరేషన్ చేసి సరి చేశారు. ఎముకలు విరగకుండా నాలుగు లోహపు రేకులతో తయారు చేసిన తొడుగులను కాళ్లకు తొడిగి, కర్ర సాయంతో నడుస్తున్నాను. నేను ఏ ప్రాంతానికీ, ఏ దేశానికీ పోలేకున్నా నా బొమ్మలు పోతున్నాయి. అందుకు చాలా సంతోషంగా ఉంది' అంటున్నది రాధిక. ఇరుగింటి వాళ్లతో మొదలైన బొమ్మల వ్యాపారం ఇప్పుడు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, అరబ్ ఎమిరేట్స్ తదితర దేశాల దాకా విస్తరించింది. దేశంలోని 24 రాష్ట్రాలతోపాటు ఆరు దేశాలకు తన ఆఫ్రికా బొమ్మలు ప్రయాణించాయి. ఆమె పట్టుదల, ఉత్సాహాన్ని ప్రభుత్వం గుర్తించింది.

ఇటీవలే తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకుంది రాధిక. ఆయనను కలిసినప్పుడు ఆఫ్రికన్ పేపర్ బొమ్మను కానుకగా ఇచ్చింది. విద్యార్థుల్లో మనోధైర్యం నింపడాకి తన స్ఫూర్తివంతమైన ప్రయాణాన్ని వివరించేందుకు రాధికను పాఠశాలలు, కళాశాలలు ఆహ్వానిస్తున్నాయి. ఒకప్పుడు తన శారీరక పరిస్థితిని చూసి చేర్చుకునేందుకు నిరాకరించిన పాఠశాలలు కూడా ఆమెను పిలిచి ఉపన్యసించమని అడుగుతున్నాయి. అవమానం ఎదుర్కొన్నచోటే గౌరవం పొందిన రాధిక తనదైన బొమ్మల ప్రపంచాన్ని నిర్మించుకుంటూ, వ్యాపారంలో రాణిస్తూ.. ఎందరికో స్ఫూర్తినిస్తున్నది.

# భారత ప్రజాస్వామ్య చరిత్రలో
## రాజ్యాంగ తొలి సమావేశం కీలక ఘట్టం

***భారత దేశానికి స్వాతంత్ర్యం పొందిన తర్వాత, దేశం శాశ్వతమైన పరిపాలనా వ్యవస్థ కోసం ఒక రాజ్యాంగాన్ని రూపొందించు కోవాల్సిన అవసరం అత్యవసరంగా మారింది. ఈ దిశగా 1946 డిసెంబర్ 9న రాజ్యాంగ సభ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఓ కీలక ఘట్టంగా నిలిచింది.***

రాజ్యాంగ సభ ఏర్పాటుకు నేపథ్యం...

కేబినెట్ మిషన్ ప్రణాళిక (1946): బ్రిటన్ ప్రభుత్వం, స్వతంత్ర భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఒక రాజ్యాంగ సభ ఏర్పాటుకు పథకాన్ని రూపొందించింది. కేబినెట్ మిషన్ ప్రణాళిక ప్రకారం, మొత్తం 389 మంది సభ్యులతో రాజ్యాంగ సభ ఏర్పడింది.

సభ సభ్యుల ఎంపిక...

సభ సభ్యులను ప్రజల ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా కాకుండా, ప్రాంతీయ శాసనసభల ద్వారా ఎన్నుకున్నారు. 296 మంది సభ్యులు బ్రిటిష్ ఇండియా నుంచి, 93 మంది సభ్యులు దేశీయ సంస్థానాల నుంచి ఎంపికయ్యారు.

భిన్నత్వానికి ప్రాధాన్యత...

భారత రాజ్యాంగ సభ, దేశంలోని అన్ని వర్గాలు, మతాలు, కులాలకు చెందిన ప్రతినిధులను చేర్చింది. ఇది భారత దేశంలోని విభిన్నతను అద్భుతంగా ప్రతిబింబించింది.

తొలి సమావేశం, ప్రధానాంశాలు...

రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946 డిసెంబర్ 9న, ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ హాల్ (ప్రస్తుత పార్లమెంట్ భవనం సెంట్రల్ హాల్) లో జరిగింది. సచ్చిదానంద సిన్హా సభకు అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. తొలి సమావేశానికి 207 మంది సభ్యులు హాజరయ్యారు. పాకిస్థాన్ ఏర్పాటుకు సంబంధించిన చర్చల కారణంగా, కొన్ని ప్రాంతాల నుంచి సభ్యులు హాజరు కాలేకపోయారు.

తాత్కాలిక, స్థిర అధ్యక్షులు...

సభ ప్రారంభ సమావేశానికి సచిదానంద సింహా తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించ బడ్డారు. డిసెంబర్ 11న, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ సభకు స్థిర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

రాజ్యాంగ రూపకల్పన కమిటీలు... రాజ్యాంగ రూపకల్పనకు వివిధ కమిటీలు ఏర్పాటు చేశారు. వాటిలో రాజ్యాంగ ముసాయిదా కమిటీ అత్యంత ప్రాధాన్యత కలిగింది. ఈ కమిటీకి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్మన్‌గా నియమించ బడ్డారు. అంబేద్కర్ నాయకత్వంలో కమిటీ రాజ్యాంగానికి రూపకల్పన చేయడంలో కీలక పాత్ర పోషించింది. 1948 ఫిబ్రవరిలో భారత రాజ్యాంగం తొలి ముసాయిదాను బీఎన్ రావు తయారు చేశారు. (బీఎన్ రావు సేవలకు గుర్తింపుగా 1938లో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు 'సర్' బిరుదును ఇచ్చింది). బీఎన్‌రావు తయారు చేసిన రాజ్యాంగం ముసాయిదాను అధ్యయనం చేసి తుది ప్రతిని రూపొందించేందుకు ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షత వహించారు.

రాజ్యాంగ రూపకల్పన ప్రక్రియ... రాజ్యాంగంపై 2 సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజులు పాటు చర్చలు జరిగాయి. సభలో 11 సెషన్లు నిర్వహించి, 114 రోజులు రాజ్యాంగ రూపకల్పనకు కేటాయించారు.

భిన్న అభిప్రాయాలకు గౌరవం... రాజ్యాంగ రూపకల్పనలో సభ్యుల భిన్న అభిప్రాయాలను సముచితంగా చేర్చారు. సమ్మిళిత భావనను ప్రతిబింబిస్తూ ప్రజాస్వామ్య, సమానత్వ ప్రాథమ్యాలను దృఢంగా ప్రతిష్ఠించారు.


రాజ్యాంగ ఆమోదం...రాజ్యాంగ ముసాయిదాను 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించింది. 1950 జనవరి 26న, ఇది అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ సభ ప్రాముఖ్యత... రాజ్యాంగ సభ, భారతదేశ ప్రజాస్వామ్యాన్ని స్థాపించేందుకు ఒక బలమైన పునాదిని అందించింది. వివిధ భాషలు, మతాలు, సంస్కృతులు కలిగిన ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తూ రాజ్యాంగం రూపు దిద్దబడింది.

సమాజహితానికి మార్గదర్శకం: రాజ్యాంగం భారత ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం వంటి మూలాధికారాలను అందించింది. భారత రాజ్యాంగ తొలి సమావేశం దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించే గొప్ప ఘట్టం. ఇది భారతదేశ ప్రజల ఆకాంక్షలను, సామూహిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ చరిత్రాత్మక సమావేశం భారత ప్రజాస్వామ్యానికి మాత్రమే కాక, భారత జాతీయ చైతన్యానికి కూడా చిరస్మరణీయంగా నిలిచింది.

**రామ కిష్టయ్య సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494**

# థైరాయిడ్ పేషెంట్స్ కచ్చితంగా తినాల్సిన..

# అయోడిన్ రిచ్ ఫుడ్స్..!



ప్రస్తుతం థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. థైరాయిడ్ పేషెంట్స్ అయోడిన్ రిచ్ ఫుడ్స్ తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. థైరాయిడ్ సమస్య.. ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు అంతరాయం కలిగిస్తుంది. థైరాయిడ్ సమస్యను నిర్లక్ష్యం చేస్తే.. గుండె, మెదడు, లివర్, కిడ్నీ, చర్మంతో సహా వివిధ అవయవాలపై హానికర ప్రభావం పడే ప్రమాదం ఉంది. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుంటాయి. శ్వాసవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ.. ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. హార్మోన్ ఉత్పత్తిలో అసమతుల్యత థైరాయిడ్ రుగ్మతల లక్షణాలకు దారి తీస్తుంది. థైరాయిడ్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. ఆహారంపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం.?

థైరాయిడ్ ఉంటే.. ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..?



**సీవీడ్..** కెల్ప్, నోరి, కొంబు వంటి సీవీడ్స్‌లో అయోడిన్ పుష్కలంగా లభిస్తుంది. కెల్ప్‌లో పాంతోతేనిక్ యాసిడ్, రిబోఫ్లావిన్ ఉంటాయి. ఇవి థైరాయిడ్ అసమతుల్యతతో సంబంధం ఉన్న ఆందోళన, డిప్రెషన్‌ను నిర్వహించడానికి తోడ్పడతాయి.

**చీజ్..**చీజ్ శరీరానికి..కాల్షియం, ఆరోగ్యకరమైన కొవ్వులను అందించడమే కాకుండా వీటిలో అయోడిన్ మెండుగా ఉంటుంది. చెడ్డార్, మోజారెల్లా చీజ్ బెస్ట్ ఆప్షన్స్. పాలలోనూ అయోడిన్ సమృద్ధిగా దొరుకుతుంది. ప్రతి 250 పాలలో దాదాపు 150 మైక్రోగ్రాముల అయోడిన్ ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**ట్యూనా..** ప్రతి 6-ఔన్సుల ట్యూనా 34 మైక్రోగ్రాముల అయోడిన్‌ను అందిస్తుంది. మీ డైట్‌లో ట్యూనా చేర్చుకుంటే.. థైరాయిడ్ పనితీరు మెరుగుపడుతుంది. ట్యూనా మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్‌ను శరీరానికి అందిస్తుంది. రొయ్యలలోనూ అయోడిన్ సమృద్ధిగా లభిస్తుంది.

**గుడ్లు..** గుడ్లలో అయోడిన్ మెండుగా ఉంటుంది. ఒక పెద్ద గుడ్డులో 24 మైక్రోగ్రాములు అయోడిన్ ఉంటుంది. ఇది రోజువారి అవసరాలలో 16% సరఫరా చేస్తుంది.



**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.





**అయోడిన్ లోపం...**

థైరాయిడ్ గ్రంథి పనితీరులో అయోడిన్ కీలక పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ గ్రంథి మన ఆహారం నుంచి థైరాయిడ్‌ను గ్రహిస్తుంది, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి ఉపయోగిస్తుంది. పెద్దవారికి.. థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తిని సరిగ్గా నిర్వహించడానికి రోజుకు సుమారు 150 మైక్రోగ్రాముల అయోడిన్ అవసరం. అయోడిన్ లోపం, అధిక అయోడిన్ రెండూ థైరాయిడ్ పనితీరుకు అంతరాయం కలిగిస్తాయి. పనితీరును మెరుగుపరచుకోవడానికి.. అయోడిన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## వర్షాకాలంలో ముఖం...

# జిడ్డుగా ఉందా

### ఈ ప్యాక్స్ వేయండి..



వర్షాకాలం వచ్చినప్పుడు చర్మ సమస్యలు కూడా వస్తాయి. అలాంటప్పుడు ఎలాంటి చిట్కాలు పాటించాలి. ఏం చేయాలో ఈ ఆర్టికల్‌లో తెలుసుకోండి.

వర్షాకాలమైనా, ఎండకాలమైనా స్కిన్ రొటీన్ చాలా ముఖ్యం. స్కిన్ ప్రాబ్లమ్స్‌కి మెయిన్ రీజన్ వెదర్ ఎఫెక్ట్ ఉంటుంది. ఆయిలీ స్కిన్ ఉన్నవారు చాలా సమస్యల్ని ఫేస్ చేయాల్సి ఉంటుంది. వర్షాకాలంలో మరింత ఇబ్బందిగా ఉంటుంది. జిడ్డుతో పాటు చర్మంలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. తేమ పెరగడం వల్ల చర్మ రంగు మారుతుంది. ఆ సమస్య తగ్గించు కునేందుకు కొన్ని ప్యాక్స్ ప్రయత్నిం చొచ్చు. దీని వల్ల మీ స్కిన్‌ని కాపాడుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.



**దోసకాయ..**(దోసకాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. చర్మ సమస్యల్ని దూరం చేయడంలో దోసకాయ రసం బాగా పనిచేస్తుంది. దీనిని అప్లై చేయడం వల్ల జిడ్డుతనం దూరమవుతుంది. దీనిని టోనర్‌లా కూడా చేసి వాడొచ్చు. మిక్సీలో, బ్లెండర్‌లో దోసకాయని వేసి గ్రైండ్ చేసి చర్మానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి.




**ఓట్మీల్ ప్యాక్..** ఓట్స్ కూడా చర్మానికి చాలా మంచిది. ఇవి మంచి ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తాయి. చర్మ మృతకణాలను తొలగించి చర్మ సమస్యల్ని దూరం చేయడంలో ఓట్స్ బాగా పనిచేస్తాయి. అందుకోసం ఏం చేయాలంటే ఓ చిన్న గిన్నెలో ఆరెంజ్ పీల్ పౌడర్, ఎర్ర పప్పు పొడి, ఓట్స్ వేయండి. రోజ్ వాటర్ వేసి పేస్టులా చేయండి. ముఖంపై అప్లై చేసి ఆరిన తర్వాత క్లీన్ చేసుకోవాలి.

**పుదీనా..**

పుదీనా ఆకులు కూడా చర్మానికి చాలా మంచిది. కొన్ని పుదీనా ఆకుల్ని తీసుకుని దానిని పేస్టులా చేయాలి. అందులో ముల్తానీ మట్టి, తేనె, పెరుగు వేసి బాగా కలపాలి. దీనిని ముఖానికి అప్లై చేయాలి. ఆరిన తర్వాత క్లీన్ చేయాలి. దీని వల్ల స్కిన్ మెరుస్తుంది.

**నీమ్ ఫేస్ ప్యాక్..** వేపాకులో చర్మ సమస్యల్ని దూరం చేసే గుణాలు ఉన్నాయి. అనేక చర్మసమస్యలకి వేపాకుల్ని ఔషధంగా వాడొచ్చు. ఇందుకోసం ఏం చేయాలంటే ఓ చిన్న గిన్నెలో రెండు స్పూన్ల ముల్తానీ మట్టి, రెండు స్పూన్ల వేపాకుల రసం, రోజ్ వాటర్ వేయాలి. దీనిని బాగా కలిపి ఫేస్ ప్యాక్‌లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడగాలి. దీని వల్ల మొటిమలు, జిడ్డుతనం దూరమవుతుంది.

**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.







## బన్నీ ఫ్యాన్స్‌తో పెట్టుకున్న సిద్దార్థ్

సిద్దార్థ్ తాజాగా అల్లు అర్జున్ పుష్ప 2 పాట్నా ఈవెంట్‌పై కౌంటర్లు వేశాడు. అసలు పాట్నా ఈవెంట్ చూసి నేషన్ మొత్తం షాక్ అయింది. అసలు పాట్నాలో ఈవెంట్ పెట్టడమే ఓ సాహసం అనుకుంటే.. అక్కడ వేలు, లక్షల మంది రావడం చూసి అంతా నోరెళ్లబెట్టారు. అసలు నార్త్‌లో బన్నీ క్రేజ్ చూపించేందుకు అదొక ఉదాహరణగా నిలిచింది. ఇక ఇప్పుడు పుష్ప 2 నార్త్‌లో ప్రభంజనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి టైంలో సిద్దు చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. నార్త్‌లో పుష్ప క్రేజ్ ఎలా ఉందో.. ఉంటుందో అందరూ చూస్తూనే ఉన్నారు. పుష్ప కంటే పుష్ప 2 దేశాన్ని ఊపేస్తోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాడు. నాలుగు రోజుల్లోనే 800 కోట్లకు పైగా రాబట్టి సౌత్, నార్త్ అందరినీ షాక్‌కు గురి చేసింది. అయితే ఈ సక్సెస్‌ను చూసి చాలా మంది సైలెంట్ అయిపోయారనిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోలు, టాలీవుడ్ బడా స్టార్లు, ఇతర ఇండస్ట్రీకి చెందిన హీరోలెవ్వరూ కూడా పుష్ప 2 సక్సెస్, బన్నీ సాధిస్తున్న విజయాల మీద ప్రశంసలు కురిపించడం లేదు.తాజాగా సిద్దార్థ్ అయితే ప్రశంసించకపోగా.. చాలా తక్కువ చేసి మాట్లాడాడు. పుష్ప 2 కోసం పాట్నాలో అల్లు అర్జున్ నిర్వహించిన ఈవెంట్ ఎంతగా సక్సెస్ అయిందో అందరికీ తెలిసిందే. పుష్ప 2 ఈవెంట్‌ను ఓపెన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తే రెండు లక్షల మంది వచ్చినట్టుగా సమాచారం. అసలు పాట్నాలాంటి చోట ఈవెంట్ పెట్టడమే గొప్ప అంటే.. అంత మంది రావడంతో అంతా షాక్ అయ్యారు. ఇంత క్రౌడ్‌ను ఎలా మ్యానేజ్ చేశారా? అని అంతా అవాక్కయ్యారు. సిద్దు ఇప్పుడు ఈ పుష్ప 2 పాట్నా ఈవెంట్ గురించి మాట్లాడిన మాటలే వైరల్ అవుతున్నాయి. మిస్ యూ అంటూ సిద్దు ఈ వారం థియేటర్లోకి రాబోతోన్న సంగతి తెలిసిందే. అసలు రెండు వారాల క్రితమే ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాల్సింది. కానీ తమిళ నాడులో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండటంతో వాయిదా వేశారు. మరి ఇప్పుడు పుష్ప 2 ప్రభావం ఎక్కువగా ఉంది. అయినా కూడా సినిమాను రిలీజ్ చేయాలని అనుకుంటున్నాడు. మిస్ యూ ప్రమోషన్స్‌లో భాగంగా పాట్నా ఈవెంట్ గురించి మాట్లాడాడు. అదంతా ప్రమోషన్, మార్కెటింగ్ అని అన్నాడు. జేసీబీ పనికి వెళ్లినా కూడా అక్కడ చాలా మంది చూస్తారు అంటూ దారుణంగా మాట్లాడాడు. రాజకీయ సభల్లో చూస్తాం కదా అదాంతా బిర్యానీ పాకెట్, క్వాటర్ కోసం వచ్చిన క్రౌడ్ అంటూ తక్కువ చేసి మాట్లాడాడు. సిద్దు మాట్లాడిన ఈ మాటలతో బన్నీ ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. మరి నువ్వు వెళ్లి అక్కడ ఈవెంట్ పెట్టు.. ఎవరు వస్తారో చూద్దాం.. అసలు ఇప్పుడు నార్త్‌లో పుష్ప 2కి వస్తున్న కలెక్షన్లు చూస్తున్నావా? ఇంత ఇన్ సెక్యూర్‌తో ఎలా ఉంటారు అని బన్నీ ఫ్యాన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు. సిద్దార్థ్ గతంలోనూ చాలా సార్లు చాలా విషయాల్లోనూ ఇలానే నోరు జారిన సంగతి తెలిసిందే.



## సాలిడ్ కమ్ బ్యాక్ కోసం సమంత ప్లానింగ్.!

ఒకప్పుడు స్టార్ లీగ్‌లో కనిపించిన.. ఈ మధ్య స్లో అయ్యారు. హెల్త్ ఇష్యూస్ కారణంగా బ్రేక్ తీసుకున్న ఈ బ్యూటీ తరువాత బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తున్నారు. ఎక్కువగా డిజిటల్ ప్రాజెక్టస్ మీదే దృష్టి పెట్టిన సమంత, అందులోనూ యాక్షన్ రోల్స్‌కే ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. ఆల్రెడీ రిలీజ్ అయిన షోస్‌తో పాటు సెట్స్ మీద ఉన్న ప్రాజెక్ట్స్‌లోనూ అలాంటి క్యారెక్టర్స్ ప్లే చేస్తున్నారు. సమంత ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసిన ప్రాజెక్ట్ ది ఫ్యామిలీ మ్యాన్ 2.ఒకప్పుడు స్టార్ లీగ్‌లో కనిపించిన.. ఈ మధ్య స్లో అయ్యారు. హెల్త్ ఇష్యూస్ కారణంగా బ్రేక్ తీసుకున్న ఈ బ్యూటీ తరువాత బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తున్నారు. ఎక్కువగా డిజిటల్ ప్రాజెక్టస్ మీదే దృష్టి పెట్టిన సమంత, అందులోనూ యాక్షన్ రోల్స్‌కే ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. ఆల్రెడీ రిలీజ్ అయిన షోస్‌తో పాటు సెట్స్ మీద ఉన్న ప్రాజెక్ట్స్‌లోనూ అలాంటి క్యారెక్టర్స్ ప్లే చేస్తున్నారు. సమంత ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసిన ప్రాజెక్ట్ ది ఫ్యామిలీ మ్యాన్ 2. అప్పటి వరకు సౌత్ సినిమాల్లో జస్ట్ గ్లామర్ హీరోయిన్‌గా మాత్రమే ఉన్న సామ్, ఈ షోలో బోల్డ్ సీన్స్‌తో పాటు యాక్షన్ సీన్స్‌లోనూ నటించారు. నార్త్ ఎంట్రీలో యాక్షన్ ఇమేజ్ సమంతకు బాగానే హెల్ప్ అయ్యింది. అందుకే అదే టీమ్‌తో వరుస ప్రాజెక్ట్స్ చేస్తున్నారు సామ్. ఆల్రెడీ ది ఫ్యామిలీ మ్యాన్ 3లోనూ సమంత కనిపించబోతున్నారన్న హింట్ ఇచ్చారు మేకర్స్. ది ఫ్యామిలీ మ్యాన్ 2 తెరకెక్కించిన రాజ్ అండ్ డీకేనే, రీసెంట్‌గా రిలీజ్ అయిన సిటాడెల్ హనీ బన్నీకి కూడా దర్శకులు. హాలీవుడ్‌లో సూపర్ హిట్ అయిన సిటాడెల్‌ను ఇండియన్ నేటివిటీకి తగ్గట్టుగా మార్చి తెరకెక్కించారు రాజ్ అండ్ డీకే. ఈ షోలో ఏజెంట్‌గా యాక్షన్ రోల్‌లోనే కనిపించారు. ప్రజెంట్ రక్త బ్రహ్మండ్ అనే భారీ వెబ్ సిరీస్‌ను రూపొందిస్తున్నారు రాజ్ అండ్ డీకే. పీరియాడిక్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సిరీస్‌లో ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ షోలో సమంత యువరాణిగా కీలక పాత్రలో నటించబోతున్నారు.అంతేకాదు ఇందులోనూ యాక్షన్ రోలే ప్లే చేస్తున్నానని చెప్పారు సామ్. దీంతో సామ్ ఇక రెగ్యులర్ గ్లామర్ రోల్స్‌కు గుడ్ బై చెప్పేసినట్టేనా అన్న డిస్కషన్ జరుగుతోంది.




## ఓటీటీలోకి సైలెంట్‌గా వచ్చిన తంగలాన్

విక్రమ్ హీరోగా, మాళవిక మోహనన్ హీరోయిన్‌గా పా. రంజిత్ తీసిన చిత్రం తంగలాన్. విక్రమ్ ఈ మూవీ కోసం ఎంతలా కష్టపడ్డాడో ఆ మేకోవర్ చూస్తేనే అర్థం అవుతుంది. విక్రమ్ పడే కష్టానికి తగ్గ ప్రతిఫలం అయితే రావట్లేదు. తంగలాన్ కోసం విక్రమ్ పడ్డ కష్టం కొండంత అయితే.. వచ్చిన సక్సెస్, గుర్తింపు గోరంత అన్నట్టుగా ఉంటుంది. తంగలాన్ సినిమాకు థియేటర్లో మంచి రెస్పాన్స్ అయితే దక్కింది. కానీ కలెక్షన్లు అంతగా రాలేదు. మరి ఓటీటీలోకి వచ్చిన తరువాత రెస్పాన్స్ ఎలా వస్తుందో అని అంతా అనుకున్నారు. కానీ తంగలాన్ ఓటీటీ అప్డేట్ ఆలస్యం అవుతూ వచ్చింది. చాలా మంది ఇక ఆ విషయాన్ని పట్టించుకోవడం మానేశారు. కానీ సైలెంట్‌గా మేకర్లు ఈ మూవీని ఓటీటీలోకి వదిలేశారు. తంగలాన్ నెట్ ఫ్లిక్స్‌లోకి వచ్చేసిందని, స్ట్రీమింగ్ అవుతోందని మేకర్లు ప్రకటించారు. దాదాపు 17 వారాల తరువాత ఓటీటీలోకి మేకర్లు వదిలారు. ఇంత ఆలస్యం ఎందుకు అయిందని నెటిజన్లు అనుకుంటున్నారు. తంగలాన్ చిత్ర ప్రదర్శనను ఆపేయాలంటూ గతంలోనే మద్రాసు హై కోర్టులో పిల్ దాఖలు అయిన సంగతి తెలిసిందే. ఓ మతాన్ని కించపర్చేలా ఉందని కేసు వేశారు. ఈ కేసు మూలంగా కొన్ని రోజులు ఆలస్యమైంది. ఆ తరువాత నిర్మాతలు, ఓటీటీ సంస్థకు ఉన్న బేరసారాలు, ఒప్పందాల కారణంగా ఆలస్యం జరిగిందని అంటున్నారు. మరి ఓటీటీలోకి వచ్చింది కాబట్టి.. తంగలాన్ మీద చర్చలు జరుగుతాయి. విక్రమ్ పర్ఫామెన్స్ గురించి మరొక్కసారి సోషల్ మీడియా మాట్లాడుకుంటుంది. తంగలాన్ మూవీతో పా రంజిత్, జీవీ ప్రకాష్ పేర్లు అయితే బాగానే వినిపించాయి. అవార్డు విన్నింగ్ సినిమా అంటూ అందరూ ఆ మధ్య మాట్లాడుకున్నారు. ఇక ఇప్పుడు విక్రమ్ మళ్లీ కొత్త కాన్సెప్ట్‌తో రాబోతోన్నాడు. వీర ధీర శూరన్ అంటూ రాబోతోన్నాడు. ఇప్పటికే ఈ మూవీ గ్లింప్స్, టీజర్‌ను వదిలి హైప్ పెంచేశారు. ఈ చిత్రం జనవరిలో ఆడియెన్స్ ముందుకు రానుందని ఇది వరకే ప్రకటించారు.



## అల్లు అర్జున్ దెబ్బకు బాక్సాఫీస్ షేక్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుంది. నాలుగు రోజుల్లోనే రూ.829 కోట్ల గ్రాస్ రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా అత్యధిక వసూళ్లు రాబడుతూ దూసుకుపోతుంది. డైరెక్టర్ సుకుమార్ డైరెక్షన్, అల్లు అర్జున్ నటవిశ్వరూపం చూసి అడియన్స్, విమర్శకులు ఫిదా అవుతున్నారు. ఈ సినిమా మొదటి రోజు ఏకంగా రూ.294 కోట్ల గ్రాస్ రాబట్టింది. ఇక ఆదివారం ఒక్కరోజే రెండు వందల కోట్ల వరకు రాబట్టింది. హిందీ మార్కెట్లోనే రూ.86 కోట్లు కలెక్ట్ చేసిన సినిమాగా పుష్ప 2 నిలిచింది. ఇక సోమవారం సైతం పుష్ప 2 వసూళ్లు భారీగానే వచ్చినట్లుగా తెలుస్తోంది ఐదో రోజు రూ.80 నుంచి వంద కోట్లు వరకు వచ్చినట్లు సమాచారం. ప్రతీరోజూ పుష్ప రూ.150 నుంచి రూ.200 కోట్లకు పైగా రాబట్టింది. ఇప్పుడు ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.900 కోట్ల మార్క్ దాటబోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మేకర్స్ ముందు నుంచి చెబుతున్నట్లుగానే రూ.1000 కోట్లు రాబట్టేలా ఉంది.ఇప్పటివరకు ఈ సినిమా రూ.830 కోట్ల వరకు రాబట్టినట్లు సమాచారం. ఇక సోమవారం లెక్కలు కలిపితే ఈ సినిమా రూ.900 కోట్లు రావడం ఖాయమని తెలుస్తోంది. ఆరు రోజుల్లో ఈ చిత్రం రూ.1000 కోట్ల మార్క్ క్రాస్ చేసేలా ఉంది.



## రష్మికలో ఏదో తెలియని శక్తి ఉంది : రాహుల్ రవీంద్రన్

రాహుల్ రవీంద్రన్ తాజాగా రష్మికను గర్ల్ ఫ్రెండ్‌గా చూపించాడు. గర్ల్ ఫ్రెండ్ టీజర్‌లో రష్మిక చాలా కొత్తగా, పాజిటివ్‌గా కనిపించింది. రష్మిక చాలా సటిల్డ్‌గా కనిపించింది. చాలా వరకు ఆమె అల్లరి చేసే పాత్రలు, చిన్న పిల్లల్లా ఎక్స్ ట్రాలు చేసే కారెక్టర్లనే పోషించింది. కానీ ఓ హుందాతనం ప్రదర్శించి, సైలెంట్‌గానే ప్రభావం చూపించే పాత్రలను పోషించలేదు.కానీ ఈ గర్ల్ ఫ్రెండ్ పాత్ర అలాంటిదే అనిపిస్తోంది. రష్మికపై రాహుల్ వేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. రష్మిక ప్రస్తుతం నేషనల్ వైడ్‌గా హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. పుష్ప 2లో ఆమె నటన కొందరికి నచ్చలేదు. మరి కొందరికి చాలా నచ్చింది. రష్మిక యాక్టింగ్ మీద ఎప్పుడూ భిన్న రకాలుగా కామెంట్లు వస్తూనే ఉంటాయి. ఇక పుష్ప 2లో కొన్ని సీన్లు బాగా లేవని, ఇంకొన్ని సీన్లలో రష్మిక నిజంగానే బాగా యాక్ట్ చేసిందని అంటున్నారు. అలా యానిమల్, పుష్ప 2 చిత్రాలతో నేషనల్ వైడ్‌గా రష్మిక అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం అయితే చేసింది. ఇప్పుడు రష్మిక గర్ల్ ఫ్రెండ్ అంటూ అందరినీ పలకరించింది.గర్ల్ ఫ్రెండ్ టీజర్‌ను విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. కేవలం రిలీజ్ చేయడమే కాకుండా టీజర్‌కు వాయిస్ ఓవర్ కూడా ఇచ్చాడు. ఇక విజయ్ వాయిస్ ఓవర్‌లో చెప్పిన కవిత్వం, రష్మిక పరిచయం అదిరిపోయింది. రష్మిక చాలా కామ్‌గా కనిపిస్తూనే చాలానే ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. రష్మిక ఇంత సైలెంట్‌గా ఉండి.. ప్రభావం చూపించిన సీన్లు ఇవే అయి ఉంటాయి. ఎప్పుడూ వాగుతూ కనిపించే రష్మికకు ఇలాంటి ఓ డిఫరెంట్ పాత్రను రాహుల్ ఇచ్చాడు. రాహుల్ తీసిన చిలసౌ క్లాస్ ఆడియెన్స్‌ను తెగ ఆకట్టుకుంది. ఆ ఒక్క మూవీతో అటు రుహానీ, ఇటు సుశాంత్ కెరీర్‌లు ఊపందుకున్నాయి. దర్శకుడిగా, రైటర్‌గా రాహుల్‌కు మంచి పేరుని తీసుకొచ్చింది. కానీ తరువాత చేసిన మన్మథుడు 2 చిత్రం దారుణంగా విమర్శల్ని ఎదుర్కొంది. అందుకే రాహుల్ మళ్లీ చాలా గ్యాప్ తీసుకున్నాడు. తన స్టైల్లో ఓ డిఫరెంట్ లవ్ స్టోరీని రూపొందించాడనిపిస్తోంది. ఈ క్రమంలో గర్ల్ ఫ్రెండ్ సినిమాలో రష్మిక నటన, ఆమె అప్పియరెన్స్ గురించి మాట్లాడాడు. ఆమెను ట్యాగ్ చేసి ఈ ట్వీట్ వేయడం లేదు.. అలా చేస్తే ఏదో హైప్ చేసేందుకు వేసినట్టు అవుతుంది.. ఆమెలో ఏదో తెలియని శక్తి ఉంది.. అదే ఆమెను ఇంతలా వెలిగేలా చేస్తోంది.. ఆమె నటన, ఆమె యాటిట్యూడ్ ఇలా అన్నీ కూడా ఆమెతో పని చేసే దర్శకులకు ఓ వరం అంటూ రాహుల్ రవీంద్రన్ ట్వీట్ వేశాడు.



## డ్రింకర్ సాయి ప్రేమకథ

వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ప్రేమకథాచిత్రం 'డ్రింకర్ సాయి'. 'బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్' అనేది ఉపశీర్షిక. ధర్మ, ఐశ్వర్యశర్మ జంటగా నటిస్తున్నారు. కిరణ్ తిరుమలశెట్టి దర్శకుడు. బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మాతలు. ఈ నెల 27న సినిమా విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. హీరోహీరోయిన్లు ధర్మ, ఐశ్వర్య తమ పాత్రలకు ప్రాణం పోశారని, యువతరం ప్రేక్షకులను థియేటర్లకు రప్పించేందుకే కొంత యూత్‌ఫుల్ కంటెంట్‌ని ఈ కథలో పెట్టాల్సొచ్చిందని, నిజానికి ఇది అన్ని వర్గాలు మెచ్చే కథ అని, సాంకేతికంగా అన్ని విధాలా సినిమా ఆకట్టుకుంటుందని దర్శకుడు చెప్పారు. సినిమాలో నటించడం పట్ల హీరోహీరోయిన్లు ధర్మ, ఐశ్వర్య శర్మ ఆనందం వెలిబుచ్చారు. నరేట్ చేసిన దానికంటే అద్భుతంగా సినిమాను దర్శకుడు కిరణ్ తీశాడని, పనిచేసిన అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా అవుతుందని నిర్మాతలు నమ్మకం వెలిబుచ్చారు. పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్.ఎస్.కాంచి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ప్రశాంత్ అంకిరెడ్డి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com